నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 22-7-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 285 పేజీలు:6 వెల: రూ.1/-

పొట్టలో రూ. 9 కోట్లు విలువ చేసే హెరాయిన్ - సీజ్ చేసిన పోలీసులు

న్యూఢిల్లీ, జులై 21: పొట్టలో హెరాయిన్ నింపి డ్రగ్స్ రవాణాకి పాల్పడ్డారు స్మగ్లర్స్ ..రవాణా చేస్తున్న టాంజానియాకు చెందిన ప్రయాణికుడిని అధికారులు అరెస్ట్ చేశారు. చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ విభాగానికి చెందిన ఎయిర్ ఇంటెలిజెన్స్ అధికారులు సోదాలు చేపట్టారు.

ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఇ335/692లో ఉగాండాలోని ఎంటెబ్బే నుంచి జూలై 14న నగరానికి వచ్చిన టాంజానియా జాతీయుడిని అధికారులు అడ్డుకున్నారు.అతని పొట్టలో క్యాప్సూల్స్‌లో నిక్షిప్తం చేసిన హెరాయిన్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

మొత్తం హెరాయిన్ 1.266 కేజీలు ఉందని.. దాని విలువ రూ. 8.86 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఇక, ఈ ఏడాది మేలో కూడా ఇలాంటి కేసు వెలుగుచూసిన సంగతి తెలిసిందే. రూ. 5.56 కోట్ల విలువ చేసే హెరాయిన్‌ను క్యాప్సూల్స్‌లో నింపి పొట్టలో దాచి రవాణా చేస్తున్న వ్యక్తి చెన్నై కస్టమ్స్ అధికారులు అరెస్ట్ చేశారు. . దాదాపు రూ. 9 కోట్లు విలువ చేసే 1.26 కేజీల హెరాయిన్‌ను అధికారులు సీజ్ చేశారు.

బూస్టర్ డోసుల పంపిణీని వేగవంతం చేయండి-మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్, జులై 21: కరోనా చాపకింద నీరులా మళ్ళీ వ్యాపిస్తోంది. తెలంగాణలో కూడా కరోనా కేసులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాల వైద్యాధికారులతో ఆరోగ్య మంత్రి హరీశ్ రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది అలర్ట్ గా ఉండాలని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా కరోనా బూస్టర్ డోసుల పంపిణీని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారాన్ని వైద్య అధికారులు, సిబ్బంది తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వాసుపత్రుల్లో సరిపడా మందులు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఖాజా ముజీబుద్దీన్

హైదరాబాద్, జులై 21: తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్‌గా ఖాజా ముజీబుద్దీన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ నాంపల్లిలోని హజ్ హౌస్‌లో బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ..ఉర్దూ అకాడమీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

తనపై నమ్మకంతో సీఎం కేసీఆర్ పదవీ కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఖాజా ముజీబుద్దిన్ ను రాష్ట్ర మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, మహమూద్ అలీ, ఎమ్మెల్సీ కవిత, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించలేం : కేంద్రం

న్యూఢిల్లీ, జులై 21: కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించలేమని కేంద్రం స్పష్టం చేసింది. ప్రాజెక్టుకు జాతీయ హోదా అర్హత లేదని కేంద్ర నీటి జలశక్తి సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు పేర్కొన్నారు. కాళేశ్వరానికి పెట్టుబడులు అనుమతులు లేవని కేంద్ర జలశక్తి తెలిపింది. ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని సీఎం కేసీఆర్ 2016, 2018లో ప్రధానికి లేఖలు రాసినట్లు పేర్కొంది. లోక్‌సభలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా కేంద్ర మంత్రి బిశ్వేశ్వర్ తుడు సమాధానం ఇచ్చారు.

ప్రాజెక్టుకు జాతీయ హోదా కావాలంటే.. సీడబ్ల్యూసీ అధ్యయనం తప్పనిసరని, ప్రాజెక్టు అడ్వైజరీ కమిటీ కూడా ఆమోదం ఉండాలని, ప్రాజెక్టు పెట్టుబడులపై కేంద్రం నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతులు ఉంటే కాళేశ్వరాన్ని హైపవర్ స్టీరింగ్ కమిటీ పరిశీలించాలని, హైపవర్ స్టీరింగ్ కమిటీ అనుమతి ఇస్తే కాళేశ్వరానికి జాతీయ హోదా అవకాశం ఉంటుందని లేఖలో కేంద్రమంత్రి పేర్కొన్నారు.

పీఆర్వోకు మంత్రి కేటీఆర్ అభినందన

హైదరాబాద్, జులై 21: పీహెచ్‌డీలో భాగంగా జర్నలిజం అండ్ కమ్యూనికేషన్ విభాగంలో పరిశోధన చేసి బంగారు పతకం పొందిన తన పీఆర్వో మాణిక్య మహేశ్‌ను మంత్రి కేటీఆర్ అభినందించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ద్వారా 'గ్రామీణ అభివృద్ధిలో కమ్యూనికేషన్ వ్యూహాల మూల్యాంకనం' అనే అంశంపై ప్రొఫెసర్ వీ సత్తిరెడ్డి ఆధ్వర్యంలో పరిశోధన చేశారు. ఈ పరిశోధన గ్రంథానికి డాక్టరేట్‌తో పాటు బంగారు పతకాన్ని తెలుగు యూనివర్సిటీ ప్రదానం చేసింది.

ప్రభుత్వాలు చేపట్టే అభివృద్ధిని ప్రజల వద్దకు మరింత వేగంగా, సమర్థవంతంగా తీసుకువెళ్లేందుకు అవసరమైన కమ్యూనికేషన్ వ్యూహాలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని మహేశ్ తన అధ్యయనంలో గుర్తించారు. పరిశోధనకు బుధవారం రవీంద్రభారతిలో జరిగిన తెలుగు విశ్వవిద్యాలయ 15వ స్నాతకోత్సవంలో భాగంగా గవర్నర్ తమిలిసై సౌందర్యరాజన్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని యూనివర్సిటీ ప్రదానం చేసింది. ఈ నేపథ్యంలో తన పీఆర్వో మహేశ్‌ను ప్రగతి భవన్‌లో మంత్రి కేటీఆర్ అభినందించారు. డాక్టరేట్‌తో పాటు ప్రత్యేకంగా బంగారు పథకాన్ని పొందడంపై హర్షం వ్యక్తం చేశారు.

చరిత్రలో నేటినిజం

అన్నట్టుగ వేకుండగ
సుస్పష్టమ గాబటుకుచు సుస్పర మతియై
యస్టి బాట సపోదరి
"యస్టి శైలజ" వెటంగ యష్టికయగుచున్!!

(జులై 22 యస్పీ శైలజ పుట్టిన రోజు...) -రాధశ్రీ

సెల్: 9494481210

హైదరాబాద్‌లో బయోలాజికల్ -ఇ పెట్టుబడులు-2500మందికి ఉపాధి-థ్యాంక్స్ చెప్పిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్, జులై 21: ప్రముఖ ఫార్మా దిగ్గజం బయోలాజికల్ ఇ..హైదరాబాద్ లో పెట్టుబడి పెట్టనుంది.ఈ మేరకు నగరంలోని జీనోమ్ వ్యాలీలో తమ కంపెనీని విస్తరిస్తున్నట్టు ప్రకటించింది. జీనోమ్ వ్యాలీలోని తమ ప్లాంటులో రూ. 1800 కోట్ల పెట్టుబడితో ..2500 మందికి ఉపాధి కల్పిస్తున్నట్టు వెల్లడించింది. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తో గురువారం సమావేశమైన తర్వాత ఈ విస్తరణ ప్రణాళికను ప్రకటించింది. తాజా పెట్టుబడితో జాన్సెన్ కోవిడ్ వ్యాక్సిన్, ఎంఆర్ వ్యాక్సిన్, పిసివి వ్యాక్సిన్, టైఫాయిడ్ వ్యాక్సిన్, కోవిడ్ వ్యాక్సిన్, టెటానస్ టాక్సైడ్ ఆంపౌల్స్, బయోలాజికల్ ఎపిఐలు, ఫార్ములేషన్స్ మొదలైన వాటి తయారీపై దృష్టి కేంద్రీకరిస్తామని తెలిపింది.

జీనోమ్ వ్యాలీలో 'బయోలాజికల్ ఇ' విస్తరణను ప్రకటించడం ఆనందంగా ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ విస్తరణ 14 బిలియన్ డోసుల వ్యాక్సిన్లను ఉత్పత్తి చేసే ప్రపంచంలోని ఏకైక ప్రాంతంగా హైదరాబాద్‌ను మార్చిందన్నారు. హైదరాబాద్ ఇప్పటికే ప్రపంచ వ్యాక్సిన్ల రాజధానిగా పేరుగాంచిందన్నారు. 'బయోలాజికల్ ఇ' విస్తరణతో దీనికి మరింత బలం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో 'బయోలాజికల్ ఇ' మేనేజింగ్ డైరెక్టర్ మహిమా దాట్ల, రాష్ట్ర ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ పాల్గొన్నారు.

మహిళల స్వయం సమృద్ధికి సీఎం కేసీఆర్ కృషి : మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, జులై 21: తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ నాయకత్వంలో మహిళల స్వయం సమృద్ధి కి ఎప్పుడూ లేనంతగా కృషి జరుగుతున్నదని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా ఆయా సంఘాల మహిళలకు, ప్రజలకు బ్యాంకింగ్ సేవలను అందించే కార్యక్రమంలో భాగంగా.. శిక్షణ పూర్తి చేసుకున్న బ్యాంకింగ్ సఖీలకు డివైస్ పంపిణీ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ..గతంలో 2 లేదా 3 కోట్లు రుణాలు దొరికేవి కావు. ఇవ్వాళ రూ. 18 వేల కోట్లు రుణాలు అందుతున్నాయని తెలిపారు. మహిళలు నమ్మకానికి నిదర్శనం. మహిళల్లో చైతన్యం, పట్టుదల పెరిగింది. ఆర్థికంగా బాగా బలపడ్డారని మంత్రి తెలిపారు.

గ్రామాలకు మంచినీటి సదుపాయాలు కలిగాయి. మహిళలు రోడ్ల మీదకు నీటికోసం రావడం తగ్గిపోయిందన్నారు. గతంలో గ్రామాలకు వెళ్లాలంటే భయం కలిగేది. ఇప్పుడు గ్రామాల్లో కరెంటు, మంచినీరు, సాగు నీరు, పరిశుభ్రమైన పల్లెలు దర్శన మిస్తున్నాయి. పట్టణాలు, నగరాల నుండి గ్రామాలకు ప్రజలు వలస వెళ్ల పరిస్థితులు

ఏర్పడ్డాయన్నారు.

భవిష్యత్తులో బ్యాంకు సఖిల ప్రాధాన్యం పెరుగుతుంది. ఓపికగా పని చేయండి. అభివృద్ధిని సాధించాలని మంత్రి సూచించారు. ప్రజల సేవల కోసమే మహిళా స్వయం సంఘాలకు శిక్షణ ఇచ్చి, బ్యాంకు సఖీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

కార్యక్రమంలో నాబార్డు జి.ఎం. సెల్వం, ఎస్.బి.ఐ డి.జి.ఎం. నటరాజన్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ రాజ కిషోర్, సెర్ప్ బ్యాంకు లింకేజీ డైరెక్టర్ వై.ఎస్.రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లంక అధ్యక్షుడిగా ప్రమాణం చేసిన రణిల్ విక్రమసింఘే

న్యూఢిల్లీ, జులై 21: శ్రీలంక నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రణిల్? విక్రమసింఘే..ఈరోజు గురువారం ప్రమాణ స్వీకారం చేసారు. గొటబాయ రాజపక్సే స్థానంలో కొత్త అధ్యక్షుడిగా రణిల్ శ్రీలంక పార్లమెంటు ఎన్నుకుంది. పార్లమెంటులో గతవారం జరిగిన ఓటింగ్‌లో రణిల్‌కు 134 ఓట్లు లభించాయి. ఆయన ప్రత్యర్థి దలన్ అలాపేరుమాకు 82 ఓట్లు లభించాయి. మొత్తం 223 ఎంపీలు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఇద్దరు ఎంపీలు ఓటింగ్‌కు గైర్హాజరయ్యారు. పోలైన 223 ఓట్లలో 219 ఓట్లు చెల్లుబాటు అవుతాయని పరిగణనలోకి తీసుకున్నారు. నాలుగు ఓట్లు చెల్లనివిగా ప్రకటించారు.

ఇక ఈరోజు ఉదయం శ్రీలంక పార్లమెంట్ కాంప్లెక్స్‌లో ఆయన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీలంక ఎనిమిదో అధ్యక్షుడిగా 73 ఏళ్ల విక్రమసింఘేతో ప్రధాన న్యాయమూర్తి జయంత జయసూర్య ప్రమాణ స్వీకరం చేయించారు.

ఎంతో అనుభవజ్ఞుడైన రాజకీయ నాయకుడు రణిల్ విక్రమసింఘే ముందు ఇప్పుడు ఎన్నో సవాళ్లు ఉన్నాయి. దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించాల్సి ఉంటుంది. అలాగే, కొన్ని నెలలుగా ప్రజా ఆందోళనల తర్వాత పరిపాలనను పునరుద్ధరించాల్సిన బాధ్యత ఆయనపై ఉంది. ఇక రాణిల్ దేశాధ్యక్షుడిగా ఎన్నికైనా.. ప్రజల్లో మాత్రం అసహనం ఉంది. ఆయనకు వ్యతిరేకంగా భారీ ప్రదర్శనలు చేస్తున్నారు. ప్రధానిగా ఉన్న సమయంలో రాణిల్ తప్పుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.

నేటి నుంచి ప్రజాగోస - బీజేపీ భరోసా ర్యాలీ స్టార్ట్

హైదరాబాద్, జులై 21: తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో విజయడంఖా మోగించాలని కసరత్తులు చేస్తున్న బిజెపి..'పల్లె గోస బీజేపీ భరోసా' పేరుతో ఈరోజు నుండి తెలంగాణ వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలపై బైక్ ర్యాలీలు చేపట్టబోతుంది. సిద్దిపేటలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఈ ర్యాలీని ప్రారంభిస్తారు. అనంతరం వేములవాడలో నిర్వహించే బైక్‌ర్యాలీ లోనూ సంజయ్ పాల్గొంటారు. తొలివిడతలో వేములవాడ, సిద్దిపేట, బోధన్, నర్సంపేట, జుక్కల్, తాండూరు నియోజకవర్గాల్లో బైక్ యాత్రలు ఉంటాయి. ఎల్లుండి నుంచి మరో 8 స్థానాల్లో బైక్ ర్యాలీలకు బీజేపీ ఏర్పాట్లు చేసుకుంటోంది.

ఈ ర్యాలీలకు తాండూరులో పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, సిద్దిపేటలో పార్టీ మధ్యప్రదేశ్ ఇంచార్జి మురళీధర్‌రావు, జుక్కల్‌లో జాతీయ కార్యవర్గ సభ్యుడు డా.వివేక్ వెంకటస్వామి, బోధన్‌లో బీజేఎల్పీ నేత టి.రాజాసింగ్, నర్సంపేటలో పార్టీ ఎమ్మెల్యే ఎం.రఘునందన్‌రావు, వేములవాడలో మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ నేతృత్వం వహిస్తారని పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, బైక్ ర్యాలీ ఇంచార్జి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి బుధవారం మీడియాకు వెల్లడించారు.

టీఆర్ఎస్ సర్కార్ అప్రజాస్వామిక, నియంత, కుటుంబపాలనపై బీజేపీ చేస్తున్న పోరాటానికి ప్రజా మద్దతు కోరుతూ 6359199199 మొబైల్ నంబర్ ఏర్పాటు చేశామన్నారు. బీజేపీకి మద్దతు ఇవ్వాలనుకున్న వారు ఈ నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు.

మన సంస్కృతిని చాటి చెప్పేవి పండుగలు : మంత్రి తలసాని

హైదరాబాద్, జులై 21: మన సంస్కృతి, సంప్రదాయాలను చాటి చెప్పేవి పండుగలు అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మొగల్‌పురాలోని శ్రీ జగదాంబ ఆలయం వద్ద 310 దేవాలయాలకు బోనాల ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ నెల 24 న హైదరాబాద్ బోనాలు, 25 న ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు ఉంటుందన్నారు. బోనాలు గొప్పగా జరపాలనే సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం రూ.15 కోట్లు మంజూరు చేసిందన్నారు. అలాగే 100 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్లు, డ్రైనేజీ, సీవరేజ్ వంటి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.

ఢిల్లీలో, విజయవాడలో కూడా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల నిర్వహించామని ఆయన తెలిపారు. ఓల్డ్ సిటీలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల విషయంలో ప్రభుత్వం ఎప్పుడు చిత్తశుద్ధితో పని చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

ధరల పెంపు, జీఎస్టీపై కేంద్రం మొండి వైఖరి.. లోక్‌సభ నుంచి టీఆర్ఎస్ వాకౌట్

న్యూఢిల్లీ, జులై 21: ధరల పెంపు, జీఎస్టీ అంశాలపై కేంద్రం మొండి వైఖరిని అవలంబిస్తోంది. ఈ అంశాలను చర్చించాలని కోరినా.. పార్లమెంట్‌లో ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఇవాళ సభ ప్రారంభమైన తర్వాత ప్రశ్నోత్తరాలు జరిగాయి. అయితే ఆ సమయంలో విపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించారు.

ధరల పెంపు, జీఎస్టీ అంశాలపై చర్చించాలని డిమాండ్ చేశారు. కానీ కేంద్ర సర్కార్ మొండి విధానాన్ని పాటించింది. ప్రజాసమస్యలపై చర్చించాలని టీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావు పట్టుపట్టారు. కేంద్రం ఏమాత్రం స్పందించకపోవడంతో.. టీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభ నుంచి వాకౌట్ చేశారు. టీఆర్ఎస్‌తో పాటు డీఎంకే, ఎస్పీ, బీఎస్పీ, టీఎంసీ కూడా సభ నుంచి వాకౌట్ చేశాయి. స్పీకర్ చర్చకు అనుమతి ఇవ్వకపోవడంతో వాకౌట్ చేసినట్లు విపక్షాలు తెలిపాయి.

వినాయక విగ్రహాల తయారీ, నిమజ్జనం హైకోర్టు కీలక ఆదేశాలు..!

హైదరాబాద్, జులై 21: వినాయక విగ్రహాల తయారీ, నిమజ్జనంపై రాష్ట్ర హైకోర్టు గురువారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల తయారీపై నిషేధం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే, పీవోపీ విగ్రహాలను హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసి బేబి పాండ్స్‌లో వాటిని నిమజ్జనం చేయాలని చెప్పింది. అయితే, గతేడాది దీనికి సంబంధించి హైకోర్టు, సుప్రీంకోర్టు పలు ఉత్తర్వులు జారీ చేశాయి. గతేడాది కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పీవోపీ విగ్రహాలను నిషేధించాలని మార్గదర్శకాలను జారీ చేసింది. ఆ మార్గదర్శకాలను సవాల్ చేస్తూ వినాయక విగ్రహాల తయారీదారులు హైకోర్టును ఆశ్రయించారు.

కరోనాకు ముందు విగ్రహాలను తయారు చేశామని, కనీసం వాటినైనా అమ్ముకునేందుకు అనుమతి ఇవ్వాలని కోర్టును అభ్యర్థించారు. దీనిపై సుదీర్ఘంగా విచారించిన కోర్టు.. ఇందులో తాము ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది.

పీసీబీ కేవలం మార్గదర్శకాలను మాత్రమే జారీ చేసిందని, ప్రభుత్వం పీవోపీ విగ్రహాలపై ప్రభుత్వం నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయలేనందున తాము జోక్యం చేసుకోలేమని చెప్పింది. వివాదమంతా విగ్రహాల తయారీపై కాదని, కేవలం నిమజ్జనానికి సంబంధించిన ఈ విషయంలో మాత్రమే వస్తుందని హైకోర్టు పేర్కొంది. హైదరాబాద్‌లో నదులు, చెరువులు ఎక్కువగా లేనందున సమస్య తలెత్తుతుందని కోర్టు అభిప్రాయపడింది. బెంగాల్ దుర్గామాత విగ్రహాల నిమజ్జనం సందర్భంలో అక్కడ కొన్ని మార్గదర్శకాలు ఉన్నాయని, వాటిని పరిశీలించాలని సూచించింది.

కాకతీయ పద్య కవితా వేదిక, వరంగల్

ఆహ్వానము

శ్రీ మైలవరపు సాయికృష్ణ
(సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, కాలిఫోర్నియా, అమెరికా)

అష్టావధానము

తేదీ: 24-07-2022, ఆదివారం ఉ.9 గం.
వేదిక: ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల (KDC ఎదురుగా), హన్మకొండ

ముఖ్య అతిథి :- 'శతావధాని' శ్రీ ఆముదాల మురళి గారు, తిరుపతి
విశిష్ట అతిథి: :- శ్రీ పేరి దివాకర్ గారు, ప్రిన్సిపాల్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల, హన్మకొండ
సంచాలకులు :- 'సమస్యాపృచ్ఛక చక్రవర్తి' శ్రీ కంది శంకరయ్య గారు

-: పృచ్ఛకులు :-

నిషిద్ధాక్షరి :- 'అష్టావధాని' శ్రీ తిరుక్కోవళ్ళూర్ శ్రీహర్ష గారు
సమస్య :- శ్రీ యన్.వి.యన్. చారి గారు
దత్తపది :- 'అష్టావధాని' శ్రీ చేపూరి శ్రీరామ్ గారు
వర్ణన :- శ్రీ కొండా యాదగిరి గారు
న్యస్తాక్షరి :- శ్రీ అక్కెర కరుణాసాగర్ గారు
ఆశువు :- శ్రీమతి తాడూరి అరుణాదేవి గారు
వార గణనము :- శ్రీ పాతూరి రఘురామయ్య గారు
అప్రస్తుత ప్రశంస :- శ్రీ పల్లేరు వీరాస్వామి గారు

కార్యక్రమ నిర్వహణ
శ్రీ గుంటి విష్ణుమూర్తి గారు, శ్రీ సిద్దెంకి బాబు గారు

అందరూ ఆహ్వానితులే

ఏమో ?

వానలకు నేలవు
చలికి స్వాగతం
ఎండలకు విశ్రాంతి
ఉన్నదా ప్రకృతిలో నాంతి ?
ఉరుములు మెరుపులు రావచ్చు
చలి పారిపోవచ్చు
ఎండలు మండిపోవచ్చు
ఏమి జరుగుతుందో ఎవరికెరుక ?
అంతా అనిశ్చితమే కనుక !

డా॥ అనంచిత నాగేశ్వరశర్మ
9440468557.

నిరుద్యోగ యువతతో ప్రభుత్వాల దోబూచులాట

నేడు దేశ జనాభాలో 34 శాతం యువతే (15-29 ఏండ్ల వయస్సు) ఉన్నది. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశంగా ఇండియాకు 'యువభారత్' అనే పేరున్నది. 2030 నాటికి భారత్‌లో 36.5 కోట్ల యువత ఉంటారని అంచనాలు ఉన్నాయి. దేశ యువతకు ఉద్యోగ ఉపాధుల కరువున్నది. భారత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. రిటైర్‌మెంట్లు ప్రతి నెల పెరుగుతున్నాయి. ఖాళీలు ఏర్పడిన వెంటనే ఉద్యోగ భర్తీ ప్రక్రియలు చేయాల్సిన ప్రభుత్వాలు ఏళ్ల తరబడి మౌనంగా ఉంటూ యువత భవితతో ఆటలు ఆడుతున్నాయి. యువ భారతంగా పేరొందిన దేశంలో అర్హులకు తగిన ఉద్యోగాలు కరువైనాయి. ఉద్యోగ ఖాళీలతో ప్రభుత్వ యంత్రాంగ ప్రజాసేవలు నత్తనడకన కదులుతున్నాయి. ఉద్యోగాల భర్తీతో ప్రభుత్వాలకు ఆర్థిక భారం పడుతుందనే అసంబద్ధ బహిరంగ రహస్య నిర్ణయాలతో ప్రభుత్వాలు భర్తీలకు సుముఖత వ్యక్తం చేయడం లేదు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో లక్షల ఉద్యోగ ఖాళీలు:

కేంద్ర ప్రభుత్వంలో ఉన్న 40 లక్షల ఉద్యోగాల్లో 22 శాతం, అనగా 10 లక్షల ఖాళీలు ఉన్నాయని, వాటి భర్తీ ప్రక్రియను రానున్న 18 నెలల్లో పూర్తి చేస్తామని ఇటీవల ప్రభుత్వం సగర్వంగా ప్రకటించడంతో దేశ యువత సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నది. దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న జాతీయ బ్యాంకులు, రక్షణ శాఖ, వైద్యఆరోగ్య శాఖ, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, న్యాయ శాఖ లాంటి విభాగాల్లో ఖాళీలను కూడా లెక్కిస్తే నేడు 30 లక్షల ఉద్యోగాల వరకు ఖాళీగా ఉన్నాయని తెలుస్తున్నది. దేశంలోని ఒక్కొక్క రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఖాళీలు లక్షల్లో ఉంటాయనేది వాస్తవం. ప్రభుత్వంలో పెరిగిన ఉద్యోగ ఖాళీలతో ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఆలస్యం కావడం, అవినీతి చీడపీడలు పెరగడం సర్వసాధారణం అయ్యింది. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం ఉద్యోగ ప్రకటనలతో యువతను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయనే వార్తలు కూడా ప్రచారంలో ఉన్నాయి. ఉద్యోగ భర్తీ ప్రక్రియలను వేగిర పరచాలని యువత కోరుకుంటున్నది.

తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వివిధ విభాగాల్లో ఉన్న 91,142 ఖాళీలను గుర్తించామని, వీటిలో 80,039 ఉద్యోగాలకు భర్తీ ప్రక్రియ ప్రారంభిస్తామని ప్రకటించడం ముదావహమైన అయినా అన్ని అడ్డంకులు అధిగమించి సత్వరమే భర్తీ ప్రక్రియలను పూర్తి చేయాలని యువత కోరుతున్నారు. వీటిలో 11,103 ఒప్పంద ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో 66,309 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వీటిని త్వరలో భర్తీ చేయడానికి ప్రక్రియ ప్రారంభిస్తున్నామని ప్రభుత్వం తెలుపుతున్నది. ఏపిలో మె?త్తం 7,71,177 ఉద్యోగాలు ఉండగా వీటిలో 5,29,868 మంది పని చేస్తున్నారని, 1,75,000 ఒప్పంద లేదా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని తెలుస్తున్నది. శాశ్వత, తాత్కాలిక ఉద్యోగులు కలిసి 7,04,868 మంది ఉన్నట్లు ఏపి ప్రభుత్వం ఇటీవలే ప్రకటించింది.

ఒప్పంద లేదా అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు:

దీనికి తోడుగా స్వల్ప వేతనాలతో 'ఒప్పంద ఉద్యోగాలు (కాంట్రాక్ట్ జాబ్స్) లేదా అవుట్ సోర్సింగ్'తో పాటు అంగన్‌వాడీల లాంటి గౌరవ వేతన జీవుల(హానరరీ వర్కర్స్)కు పని కలిపిస్తూ ప్రభుత్వాలు యువశక్తిని అప్పనంగా దోచుకుంటున్నాయి. ప్రతి ఏట ఒప్పంద ఉద్యోగుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. 2017లో 11.11 లక్షలు, 2020లో 13.25 లక్షలు, 2021లో 24.31 లక్షల ఒప్పంద ఉద్యోగాలు కల్పించబడ్డాయని గణాంకాలు తెలుపుతున్నాయి. తక్కువ వేతనంతో, అపరిశుభ్ర వాతావరణంలో పని చేస్తున్న ఒప్పంద, అవుట్ సోర్సింగ్, గౌరవ వేతన ఉద్యోగులు దిక్కులేని దుస్థితిలో సేవలు అందిస్తున్నారు. ఏళ్ల తరబడి భర్తీలు చేపట్టని కారణంగా యువత కనీస భర్తీ వయస్సు దాటి పీజీ, పిహెచ్‌డి అర్హత కలిగిన ఉండి కూడా నిరాశతో దినసరి కూలీ పనులకు సహితం వెళ్లడానికి వెనుకబడడం లేదు. ఉద్యోగ కల్పనతో యువత దేశాభివృద్ధిలో భాగం కావడమే కాకుండా ఆందోళన బాట పట్టకుండా శాంతియుత సమాజ ప్రగతి సాధనకు దోహదపడతారని మరువరాదు.

ఉద్యోగ ఉపాధులను పెంచడం:

ఏప్రిల్ 2022లో దేశ ఉద్యోగ ఉపాధుల సంఖ్య 43.62 కోట్లు ఉందని, 42.13 శాతం శ్రమజీవులకు పని కల్పించబడిందని, యువత నిరుద్యోగ రేటు 20 శాతంగా ఉందని తేలింది. ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం ఇండియాలో ప్రతి ఏట 50 -70 లక్షల వర్కర్స్ అదనంగా చేరుతున్నారు. బ్యాక్‌లాగ్ నిరుద్యోగులు 3 కోట్లు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రాబోయే 18 మాసాల్లో కేవలం 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం సహేతుకంగా కనిపించుట లేదనే వాదన కూడా ఉంది. ఇదే దుస్థితి అన్ని కేంద్రపాలిత ప్రాంతాలు, రాష్ట్రాల్లో కూడా నెలకొని ఉందని తెలుసు కోవాలి.

ప్రైవేట్ ఉద్యోగ ఉపాధులు:

ఉద్యోగ కల్పనలో ప్రైవేట్ రంగం కూడా నిరుత్సాహపరుస్తున్నది. సాధారణంగా ప్రైవేట్ యంత్రాంగాలు తక్కువ ఉద్యోగులతో ఎక్కువ పని చేయించుకొని, తక్కువ వేతనాలను ఇస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారనే అపవాదును మూటగట్టుకుంటున్నారు. దేశంలో నెలకొన్న నిరుద్యోగ సమస్యాగ్నికి ఆజ్యం పోస్తున్నట్లుగా కరోనా వైరస్ అలలు ప్రజలను కుదిపేశాయి. పుండు మీద కారం చల్లినట్లు ఉక్రెయిన్ రష్యా యుద్ధం ధరల పెరుగుదలకు మరో ప్రధాన కారణం కావడంతో ఆర్థిక చిక్కులు, నిరుద్యోగం, ఆకలి చావులు పెరుగుతూనే ఉన్నాయి. ప్రైవేట్ రంగం కరోనా, యుద్ధం పేరుతో ఉద్యోగులను తొలగించడం, వేతనాల్లో కోతలు విధించడం జరిగిపోయింది. ఇలాంటి నిరుద్యోగ సంక్షోభానికి విరుగుడుగా ప్రభుత్వాలు పూర్తి ఉద్యోగాల ఖాళీలను సత్వరమే భర్తీ చేయాలి. యువశక్తి నిర్వీర్యం కాకుండా సకాలంలో జాగ్రత్త పడాలి. నిరుద్యోగ యువతలో నిరాశలు పెరిగితే సమాజంలో శాంతి హరించుకుపోతుందని, తీవ్రవాదంతో పాటు అక్రమ రీతులు పెరిగే ప్రమాదం ఉంటుందని మరువరాదు.

పట్టణ నిరుద్యోగం:

కరోనా కల్లోలంలో పట్టణ ఆర్థిక వ్యవస్థలు కుప్ప కూలి పోయాయి. నిరుద్యోగం, పేదరికం పెరిగాయి. వేతనం తరిగింది. నేడు పట్టణ యువత ఉద్యోగాల కల్పనకు సత్వరమే ఉపాధి హామీ పథకాలు ప్రవేశ పెట్టాలి. గ్రామీణానికి విరుద్దంగా పట్టణ యువతకు పలు సాంకేతిక అంశాల్లో ప్రత్యేక శిక్షణలు, చిన్న వ్యాపారాల స్థాపనకు ఆర్థిక సహాయం, ఆన్‌లైన్ సేవల ఉద్యోగాలు లాంటి విభాగాల వైపు యువత దృష్టిని ఆకర్షించాలి.

ప్రభుత్వాల కనీస బాధ్యత:

ప్రభుత్వాలు ప్రస్తుత ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూనే, కొత్త ఉద్యోగ ఉపాధుల కల్పనకు పథక రచనలు చేయాలి. ఉద్యోగ ఉపాధుల లేమితో వైద్య ఆరోగ్య, పోషకాహార, విద్య, అక్షరాస్యత, నైపుణ్యాలు, మహిళలు/బాలల భద్రత, తాగు నీరు, పారిశుద్ధ్యం లాంటి కనీస అంశాల్లో సమస్యలు ఉత్పన్నం అవుతాయి. కనీస అవసర వ్యవస్థలను ప్రైవెటీకరణ చేయకుండా ప్రభుత్వాలు అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు, మానవ వనరుల అభివృద్ధి, కనీస మౌళిక వసతుల కల్పనకు చొరవ చూపాలి. దీనితో పాటు పారిశ్రామికీకరణ పాలసీలను పునఃసమీక్షిస్తూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (యంయస్‌యంఈలు) ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ, ఉత్పత్తి పెంచుతూ, ఆర్థిక చేయూతను ఇస్తూ ఉద్యోగ ఉపాధులు కల్పించాలి.

మనకు మాత్రమే వరంకాగల యువశక్తిని దేశాభివృద్ధికి వినియోగిస్తూ, మానవ వనరులను నైపుణ్య నిధులుగా మార్చుతూ, ఉద్యోగ ఉపాధులతో పాటు ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా యువతను తయారు చేసే మహాయజ్ఞంలో ప్రభుత్వాలు, ప్రైవేట్ రంగాల, ప్రముఖ పాత్రను పోషించాలి. యువతే దేశ భవిత అంటూ ముందుకు సాగాలి.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

జిల్లాలోని వరద ముంపు పునరావాస కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి ఐపిఎస్

- వరద ముంపు భాదితులు అధైర్య పడకూడదు- ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే డయల్ 100కి సమాచారం అందించండి

భద్రాద్రి కొత్తగూడెం, జులై 21 (నేటినిజం ప్రతినిధి) :బుధవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి ఐపిఎస్ వరద ముంపు బాధితుల పునరావాస కేంద్రాలను సందర్శించారు. బాధితుల కొరకు చేసిన వసతులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులు ఎవరూ కూడా అధైర్య పడవద్దని, ప్రభుత్వం అన్ని రకాల సహాయక చర్యలు చేపడుతుందని తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలో అన్ని ప్రాంతాల్లో ముంపునకు గురైన బాధితుల గణన ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ముంపుకు గురైన ప్రాంతాల్లో రెవిన్యూ, పంచాయతీ, అధికారుల సమన్వయంతో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. అంటువ్యాధులు, విషజ్వరాలు, ప్రభలే అవకాశం ఉన్నందున వరద ముంపు బాధితులు తమ ఆరోగ్యాల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భాదితులకు ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు. జిల్లావ్యాప్తంగా వరద ముంపు బాధితులకు సంబంధిత అధికారులతో మాట్లాడి సహాయ కార్యక్రమాలు చేపట్టడానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు

ప్రతీ గ్రామ సచివాలయానికీ రూ.20 లక్షలు- మంత్రి ధర్మాన ప్రసాదరావు

అమరావతి, జులై 21: ప్రతీ గ్రామ సచివాలయానికి ఇరవై లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నామని, వీటిని వినియోగించుకుని సంబంధిత అభివృద్ధి పనులు తక్షణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టాలని రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు వెల్లడించారు. శ్రీకాకుళం మండలం, భైరి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడేళ్ల కిందట ఎన్నికలు జరిగినప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయమని మీ అందరికీ విన్నవించాను. మా పార్టీకి ఓటేస్తే ఏయే కార్యక్రమాలు అమలు చేస్తామో అన్నది కూడా మ్యానిఫెస్టో రూపంలో మీ అందరికీ వివరించాను. అలానే మీరు ఓటు వేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. నన్ను కూడా గెలిపించారు. పాలన పగ్గాలు అందుకుని మూడేళ్లయింది. మూడేళ్ల కాలం అంటే ఓ ప్రభుత్వం పనిచేస్తున్న తీరును అర్థం చేసుకునేందుకు, అంచనా వేసేందుకు సరైన సమయం.

ఓ ప్రభుత్వం అధికారంలో ఉండే ఐదేళ్ల కాలానికి గాను మూడేళ్ల కాలం పూర్తవ్వడం అంటే నిజంగానే ఇదొక కీలక సమయం.అందుకే మిమ్మల్ని కలిసేందుకు ఇక్కడికి వచ్చాను. మీకు ఆనాడు చెప్పిన మాటలు అన్నీ అమల్లోకి వచ్చాయా లేదా ఆచరణాయుతం అయ్యాయా అని తెలుసుకునేందుకే ఈ గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం. అందుకే మీకు అందుతున్న పథకాలు, వాటి తీరుతెన్నులు తెలుసుకున్నాకే నేను ఇచ్చిన మాటలు అన్నీ నిలబెట్టుకున్నాకే మళ్లీ మీ దగ్గరకు ఓటు అడిగేందుకు వస్తాను. ఏ విధంగా చూసుకున్నా మహిళల గౌరవాన్ని పెంచిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం.. ఆ సంగతి మీరు మరిచిపోకూడదు. అదేవిధంగా గ్రామంలో విద్యుత్ సరఫరా కు సంబంధించి సమస్య ఉందని నా దృష్టికి తెచ్చారు. ఇందుకోసం కొత్త లైన్ మంజూరుకు ఎనిమిది లక్షల రూపాయలు తక్షణమే కేటాయించాలని సంబంధిత అధికారులను ఆదేశించానని చెప్పారాయన.

యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు మాట్లాడుతూ, గత ప్రభుత్వానికి వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం తేడాను వివరించారు. ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య దళారీ వ్యవస్థ లేకుండా, మధ్యవర్తులు, లంచాలు లేకుండా, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలును అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నిర్మల శ్రీనివాసరావు, ఎంపిడివో వెంకట్ రామన్, ఎమ్మార్వో వెంకటరావు, సర్పంచ్ ఇందుమతి, ఎఎంసి చైర్మన్ ముకళ్ల తాతబాబు, వైస్సార్సీపీ నాయకులు అంబటి శ్రీనివాసరావు, చిట్టి జనార్ధనరావు, ఎచ్చెర్ల శ్రీధర్, చల్లా రవికుమార్, మోహన్, సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ మూడవ ఎడిషన్‌ను ప్రారంభించనున్న నీతి ఆయోగ్

న్యూఢిల్లీ, జులై 21: 2022 జూలై 21న నీతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ మూడవ ఎడిషన్‌ను నీతి ఆయోగ్ విడుదల చేస్తుంది. ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ 2021ని నీతి ఆయోగ్ వైస్-ఛైర్మన్ శ్రీ సుమన్ బేరీ..సభ్యుడు డాక్టర్ వి కె సరస్వత్, శ్రీ పరమేశ్వరన్ అయ్యర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు ఇతర గౌరవనీయ ప్రముఖుల సమక్షంలో విడుదల చేస్తారు.

ఇండెక్స్ మూడవ ఎడిషన్ విడుదల - మొదటి మరియు రెండవ ఎడిషన్‌లు వరుసగా అక్టోబర్, 2019 మరియు జనవరి, 2021లో ప్రారంభించబడ్డాయి. దేశాన్ని ఒక ఆవిష్కరణ-ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి ప్రభుత్వం చేస్తోన్న నిరంతర నిబద్ధతను ఇది ధృవీకరిస్తుంది.

కొవిడ్ మహమ్మారి గ్లోబల్ డెమోగ్రాఫిక్ ల్యాండ్‌స్కేప్‌కు ఆటంకం కలిగించిన నేపథ్యంలో ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ 2021 రూపొందించ బడింది. స్థితిస్థాపకత మరియు సంక్షోభం-ఆధారిత ఆవిష్కరణలు ఈ క్లిష్ట సమయాల్లో భారతదేశం తిరిగి పుంజుకోవడానికి సహాయపడ్డాయి. ఉప జాతీయ స్థాయిలో ఆవిష్కరణ సామర్థ్యాలు మరియు పర్యావరణ వ్యవస్థలను పరిశీలించే ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ 2021 అటువంటి సంక్షోభ ఆధారిత ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఉపయోగపడే కారకాలు మరియు ఉత్ప్రేరకాలను హైలైట్ చేస్తుంది.

మూడవ ఎడిషన్ గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ (జీఐఐ) ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడం ద్వారా దేశంలో ఆవిష్కరణ విశ్లేషణ పరిధిని బలోపేతం చేస్తుంది. మునుపటి ఎడిషన్‌లో ఉపయోగించిన 36 సూచికలతో పోలిస్తే (విజ్. ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ 2020) 66 ప్రత్యేక సూచికల పరిచయంతో కొత్త ఫ్రేమ్‌వర్క్ భారతదేశంలో ఆవిష్కరణ పనితీరును కొలవడానికి మరింత సూక్ష్మమైన మరియు సమగ్రమైన దృక్పథాన్ని అందిస్తుంది. ఈ సమగ్ర ఫ్రేమ్‌వర్క్ ద్వారా ఈ ఇండెక్స్ భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల ఆవిష్కరణ పనితీరును అంచనా వేస్తుంది. రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు వాటి పనితీరును సమర్థవంతంగా పోల్చడం కోసం 17 'ప్రధాన రాష్ట్రాలు', 10 'ఈశాన్య మరియు కొండ ప్రాంతాలు' మరియు 9 'కేంద్రపాలిత ప్రాంతాలు మరియు నగర రాష్ట్రాలు'గా విభజించబడ్డాయి.

ఇండికేటర్లలో మెరుగుదలని మూల్యాంకనం చేయడం ద్వారా ఇన్నోవేషన్ డ్రైవర్ల వివరణాత్మక విశ్లేషణను ప్రదర్శించడానికి ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ 2021లో ప్రత్యేక విభాగం కూడా ప్రవేశపెట్టబడింది. ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ 2020లో రాష్ట్రాలు తమ స్థానాన్ని మరియు వాటి ర్యాంకింగ్‌లో మార్పుకు దారితీసిన అంశాలను అంచనా వేయవచ్చు.ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్‌తో నీతి ఆయోగ్ దేశంలోని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను బెంచ్‌మార్క్ చేయడానికి ఒక పొందికైన సాధనాన్ని అభివృద్ధి చేయడానికి ఒక ప్రయాణాన్ని ప్రారంభించింది. తద్వారా వాటిలో పోటీతత్వ మరియు సహకార సమాఖ్య రెండింటినీ ప్రోత్సహిస్తుంది.

డిగ్రీ అడ్మిషన్లు మరింత ఆలస్యం.. ఇంటర్ సప్లిమెంటరీ తర్వాతే నిర్వహణ

అమరావతి, జులై 21: రాష్ట్రంలో డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్ల ప్రక్రియ మరింత ఆలస్యమయ్యేలా ఉంది. కరోనాకు ముందు వరకు ఏటా జూలై ఒకటో తేదీ నుంచి అడ్మిషన్ల స్వీకరణ, ఆ వెంటనే తరగతుల ప్రారంభం జరిగేది.

అయితే గత రెండేళ్లు కోవిడ్- 19 కారణంగా విద్యా సంవత్సరం ప్రారంభం కావడంలో తీవ్ర జాప్యం జరిగిన విషయం తెలిసిందే. ఆ ప్రభావం గత విద్యా సంవత్సరంపైనా చూపడంతో ఇంటర్మీడియట్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఫెయిలయ్యారు. గత నెల 22న విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఫస్టియర్ 54 శాతం, సెకండియర్ 61 శాతం మంది పాసయ్యారు. ఈ నేపథ్యంలో ఫెయిలైన విద్యార్థులు వెనుకబడిపోకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది.

ఆ మేరకు షెడ్యూల్ కూడా విడుదల చేసింది. పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పాస్తైతే.. వారిని రెగ్యులర్‌గా పాస్‌గా వారితోపాటుగానే పరిగణించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. అదే విధంగా మార్కుల మెమోలనూ విడుదల చేయనున్నారు.ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా అదే విధంగా విద్యా సంవత్సరం నష్టపోకుండా ఆగస్టు మూడో తేదీ నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించి, త్వరితగతిన ఫలితాలు విడుదల చేయనున్నారు.

ఈ నేపథ్యంలో సప్లిమెంటరీ పరీక్షలు పూర్తయ్యే వరకు డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యేలా లేదు. దీంతో సెప్టెంబర్ నెలలోకానీ డిగ్రీ తరగతులు ప్రారంభం కాని పరిస్థితులు కనిపిస్తున్నాయి.

దాదాపు రెండు నెలలు ఆలస్యంగా డిగ్రీ విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. అయితే వచ్చే ఏడాది నుంచి షెడ్యూల్ ప్రకారమే నిర్వహించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలను రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్ నిర్వహించాలని దాదాపు పది వేల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల పరీక్షల జవాబు పత్రా పరిశీలన దాదాపుగా పూర్తయింది. వచ్చే వారంలో రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కు సంబంధించిన ఫలితాలు వెల్లడి కానున్నట్లు సమాచారం

3 నుంచి ఓపెన్ స్కూల్ సప్లిమెంటరీ పరీక్షలు.. పది, ఇంటర్ విద్యార్థుల కోసం ఏర్పాట్లు..

అమరావతి, జులై 21: ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆగస్టు మూడో తేదీ నుంచి సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు బుధవారం ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం షెడ్యూల్ విడుదల చేసింది. పదో తరగతి పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఇంటర్మీడియట్‌కు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి.

మూడో తేదీన పదో తరగతి 205- తెలుగు, 206- ఉర్దూ, 208- కన్నడ, 233- ఒరియా, 237- తమిళం, ఇంటర్ 301- హిందీ, 305- తెలుగు, 306- ఉర్దూ పరీక్షలు జరుగుతాయి. 4వ తేదీన 202- ఇంగ్లిష్, 302- ఇంగ్లిష్, ఐదున 211- గణితం, భారతీయ సంస్కృతి, వారసత్వం, 311- గణితం, 315- చరిత్ర, 320- వ్యాపార గణక శాస్త్రం, ఆరో తేదీన 21- శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం, 216- గృహ విజ్ఞాన శాస్త్రం, 312- భౌతిక శాస్త్రం, 317- రాజనీతి శాస్త్రం, పౌర శాస్త్రం, 328- మనో విజ్ఞాన శాస్త్రం, 8న 213- సాంఘిక శాస్త్రం, 214- ఆర్థిక శాస్త్రం, 313- రసాయన శాస్త్రం, 318- ఆర్థిక శాస్త్రం, 331- సామాజిక శాస్త్రం, 10న 201- హిందీ, 314- జీవ శాస్త్రం, 319- వాణిజ్య, వ్యాపార శాస్త్రం, 321- గృహ విజ్ఞాన శాస్త్రం, 11న 215- బిజినెస్ స్టడీస్, 222- మనో విజ్ఞాన శాస్త్రం, అన్ని వృత్తి విద్యా సబ్జెక్టులకు, ఇంటర్‌లో కూడా అన్ని వృత్తి విద్యా సబ్జెక్టులకు పరీక్షలు జరుగుతాయి. ఇంటర్ జనరల్, ఒకేషనల్ విద్యా కోర్సులకు ఆగస్టు 17 నుంచి 20వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి.

శ్రీలంకతో రాష్ట్రాలకు పోలికెందుకు, ఆర్థిక క్రమశిక్షణ కేంద్రానికి అవసరమే.. వైసీపీ ఎంపీల ధ్వజం

న్యూఢిల్లీ, జులై 21: రాష్ట్రాలను శ్రీలంకతో ఎలా పోలుస్తారని వైఎస్సార్సీపీ పార్లమెంట్ సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ గురజాడ హాల్‌లో ఆ పార్టీ ఎంపీలు డాక్టర్ తలారి రంగయ్య, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, రెడ్డప్ప విలేకరుల సమావేశం నిర్వహించారు. శ్రీలంకతో రాష్ట్రాలను పోల్చడం సరికాదన్నారు. శ్రీలంక ఆర్థిక వ్యవస్థ పతనం కావడానికి వేర్వేరు కారణాలున్నాయని చెప్పుకొచ్చారు.

గణనీయంగా వాణిజ్య ఎగుమతులు

శ్రీలంకలో వాణిజ్య ఎగుమతులు గత మూడేళ్లలో చూస్తే తగ్గాయని, అదే సమయంలో రాష్ట్రంలో వాణిజ్య ఎగుమతులు గణనీయంగా పెరిగాయని ఎంపీలు అన్నారు. శ్రీలంకలో వాణిజ్య ఎగుమతులు 2019?20లో 19 బిలియన్ డాలర్లు కాగా, ఆ తర్వాత ఏడాది 2020?21లో అవి 13 బిలియన్ డాలర్లకు తగ్గి, 2021?22లో 14 బిలియన్ డాలర్ల వాణిజ్య ఎగుమతులు నమోదయ్యాయని వారు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో మూడేళ్లలో వాణిజ్య ఎగుమతులు గణనీయంగా పెరిగాయని హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర జీఎస్‌డీపీ మెరుగు

రాష్ట్ర జీఎస్‌డీపీని శ్రీలంక జీడీపీతో పోల్చితే మన జీఎస్‌డీపీ చాలా బాగుందని వైసీపీ ఎంపీలు తెలిపారు. శ్రీలంక జీడీపీ 81 బిలియన్ డాలర్లు కాగా, మన జీఎస్‌డీపీ 160 బిలియన్ డాలర్లు. అంటే ఒక దేశం కంటే మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చాలా ముందంజలో ఉందన్నారు.

అప్పుల్లో కూడా రాష్ట్రానికి, శ్రీలంకకు ఎక్కడా పోలిక లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర అప్పుల కంటే ఇవాళ కేంద్రం చేసిన అప్పులే ఎక్కువని ఎద్దేవా చేశారు. కేంద్రం అప్పులు ఏకంగా 133 లక్షల కోట్లకు చేరుకున్నాయని రంగయ్య, అయోధ్య రామిరెడ్డి, రెడ్డప్ప ధ్వజమెత్తారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయొద్దని వారు హితవు పలికారు.

ప్రతి రూపాయికి లెక్క ఉంది:

ఆంధ్రప్రదేశ్ అప్పుల్లో ప్రతి రూపాయికి లెక్క ఉందని తేల్చి చెప్పారు. రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ మూడేళ్లలో రూ.1.65 లక్షల కోట్లు నగదు బదిలీ (డీబీటీ) ద్వారా నేరుగా ప్రజలకు చేరాయని ఎంపీలు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా అవినీతికి తావు లేకుండా, పూర్తి పారదర్శకంగా అప్పులు చేసి అనుత్పాదక రంగాలపై ఖర్చు చేసిందని తెలిపారు. ప్రభుత్వం సంక్షేమం కోసం ఇస్తున్న ప్రతి రూపాయి నిరుపేదల ఖాతాల్లో చేరుతోందని చెప్పారు. నాడు-నేడు కార్యక్రమంతో స్కూళ్లు, ఆస్పత్రుల రూపురేఖలు పూర్తిగా మారుతున్నాయని ఎంపీలు సంతోషం వ్యక్తం చేశారు. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్న రాష్ట్రాన్ని శ్రీలంకతో పోల్చవద్దని విజ్ఞప్తి చేశారు.

పోలవరం బాధ్యత కేంద్రానిదే

పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించిన కేంద్ర ప్రభుత్వానిదే దాని బాధ్యతని వైస

పేద ప్రజలను కాపాడుతున్న ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ - ఈదురు ఐలయ్య ,మండల పార్టీ అధ్యక్షులు

మహబూబాబాద్, జులై 21 (నేటినిజం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామములో ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీ రాజ్ ,గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖ మంత్రి సహకారంతో రాయిపెల్లి సోమయ్యకు 55000=00 రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో పేదలకు వైద్య ఖర్చులు ఇచ్చి పేద ప్రజలను కాపాడుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ అని ఈదురు ఐలయ్య తెరాసా మండల పార్టీ అధ్యక్షులు పెద్దవంగర అన్నారు. ఈ కార్యక్రమంలో తెరాసా గ్రామ పార్టీ అధ్యక్షులు కొల్లూరి రమేష్, గౌడ సంఘం అధ్యక్షులు రాయిపెల్లి సత్యనారాయణ, మాజీ వార్డు సభ్యులు కొయ్యేడి యాకయ్య, కొయ్యేడి రామూర్తి, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు పిట్టల వెంకన్న,నాయకులు పాక అర్జున్, మెడబోయిన నర్సింహా,కొయ్యేడి రామక్కా,రాయిపెల్లి శంకరయ్య, కొయ్యేడి వెంకటసోములు, గుంటుక రమేష్,ఆలయ ధర్మకర్త కొల్లూరి నారాయణ,యూత్ నాయకులు గట్ల సాయి,పాలవెల్లి సైదులు,రాయిపెల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు....

పాలేరు జలాశయం నుంచి నీటిని విడుదల చేసిన మంత్రి పువ్వాడ

-లాకులు ఎత్తి నీటి విడుదల

ఖమ్మం, జులై 21: (నేటినిజం ప్రతినిధి): నాగార్జునసాగర్ రెండో జోన్ పరిధిలో ఉన్న ఖమ్మం జిల్లా ఆయకట్టుకు పాలేరు జలాశయం నుంచి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నీటిని విడుదల చేశారు.

ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, సంద్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్సీ తాతా మధు, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లాకులు ఎత్తి ఎడమకాలువకు నీటిని విడుదల చేశారు

ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా పడటం, కృష్ణాపరివాహకం నుంచి ప్రాజెక్టులకు గణనీయంగా నీరు చేరడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ ఆదేశాలతో ముందుగానే సాగర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు.

ఆన్ - ఆఫ్ పద్ధతిలో నీటిని అందించేందుకు అధికారులు తగు ప్రణాళికలు సిద్ధం చేశారు.

ఖమ్మం జిల్లాలో సుమారు 2.5 లక్షల ఎకరాలు సాగయ్యే అవకాశం ఉందని, ఇదిలా ఉంటే సాగర్ మొదటి జోన్ నుంచి 2వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండటంతో పాలేరు జలాశయం జలకళను సంతరించుకుందన్నారు.

23 అడుగుల గరిష్ఠ నీటిమట్టానికి గాను 22అడుగుల మేర నీరు చేరిందని, ఇప్పటికే రైతులు సాగుపనులను ముమ్మరం చేశారు పేర్కొన్నారు.

తుంగభద్ర నుండి నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా నీటి విడుదల కు ఆదేశించారని అన్నారు.

గత ప్రభుత్వ హాయంలో అర టీఎంసీ కోసం కోట్లాడిన పరిస్థితుల నుండి, నేడు స్వారాష్ట్రలో సంవృద్ధిగా సాగునీరు అందిస్తుందని పేర్కొన్నారు.

ఎడమ గట్టు వద్ద గల విద్యుత కేంద్రం నుండి విద్యుత్ ఉత్పత్తి చేసుకుంటూ దిగువకు నీరు అందించడం జరుగుతుందని, తద్వారా దాదాపు 40 రోజుల ముందు మనకు సాగునీరు అందుతుందన్నారు.

గతంలో ఒక్క పంట కూడా తీయాలేని పరిస్థితుల నుండి నేడు రైతులు రెండు పంటలు పండించునే స్థాయికి చేరుకున్నామన్నారు.

ఇప్పటికే జిల్లా రైతులకు అవసరమయ్యే ఎరువులు, విత్తనాలు సంసిద్ధం చేశామని, ఇప్పటికే వాటన్నిటిని నిల్వ చేసుకోవడం జరిగిందన్నారు.

గతంలో విధంగానే కొనుగోలు కేంద్రాలు యధాతథంగా కొనసాగుతుందన్నారు.

రాష్ట్రాన్ని కేసీఆర్ ని ఇబ్బంది పెట్టాలని ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల నిరంకుశత్వంగా వ్యవహరిస్తోందన్నారు.

వన్యప్రాణి సంరక్షణ మరియు స్థిరమైన జీవవైవిధ్య వినియోగంపై అవగాహన ఒప్పందంపై సంతకాలు చేసిన భారతదేశం-నమీబియా

న్యూఢిల్లీ, జులై 21: వన్యప్రాణి సంరక్షణ మరియు స్థిరమైన జీవ వైవిధ్య వినియోగంపై భారతదేశ ప్రభుత్వం మరియు రిపబ్లిక్ ఆఫ్ నమీబియా ప్రభుత్వం ఈ రోజు ఒక అవగాహన ఒప్పందం (ఎంఒయు) పై సంతకాలు చేశాయి. భారతదేశంలో చారిత్రక చిరుత జాతి పూర్వ స్థాయికి చేరుకునేలా చూసేందుకు ఈ ఒప్పందం ద్వారా రెండు దేశాలు కృషి చేస్తాయి. స్థాపించడానికి కుదుర్చుకున్నాయి. పరస్పర గౌరవం, సార్వభౌమాధికారం, సమానత్వం మరియు భారతదేశం మరియు నమీబియా దేశాలకు ప్రయోజనం కలిగే విధంగా వన్యప్రాణుల సంరక్షణ మరియు స్థిరమైన జీవవైవిధ్య వినియోగాన్ని ప్రోత్సహించడానికి ఎంఒయు దోహదపడుతుంది.

ఎంఒయులో ప్రాధాన్యతా క్రమంపై అమలు జరిగే ప్రధాన అంశాలు:

-అంతరించిపోతున్న చిరుతలను సంరక్షించి గతంలో సంచరించిన ప్రాంతాల్లో సంచరించే విధంగా చర్యలు అమలు చేస్తూ చిరుతల సంరక్షణ మరియు పునరుద్ధరణ అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక దృష్టితో జీవవైవిధ్య పరిరక్షణ,

-ఎండు దేశాలలో చిరుత సంరక్షణను ప్రోత్సహించే లక్ష్యంతో నైపుణ్యం మరియు సామర్థ్యం భాగస్వామ్యం మరియు మార్పిడి,

-ఉత్తమ పద్ధతులు మార్పిడి చేసుకోవడం ద్వారా వన్యప్రాణుల సంరక్షణ మరియు స్థిరమైన జీవవైవిధ్య వినియోగం సాధించడం

- సాంకేతిక అనువర్తనాలు, వన్యప్రాణుల ఆవాసాలలో నివసించే స్థానిక ప్రజలకు జీవనోపాధిని కల్పించడం, జీవవైవిధ్య పరిరక్షణకు విధానాలు అమలు చేయడం

-వాతావరణ మార్పు, పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ ప్రభావ అంచనా, కాలుష్యం మరియు వ్యర్థాల నిర్వహణ మరియు పరస్పర ఆసక్తి ఉన్న ఇతర రంగాల్లో సహకారం అందించుకోవడం

-వన్యప్రాణుల నిర్వహణలో శిక్షణ మరియు విద్య కోసం సిబ్బంది మార్పిడి, సంబంధిత అంశాల్లో సాంకేతిక నైపుణ్యాన్ని పంచుకోవడం.

పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ అంశాల అమలు, విలువల పరిరక్షణలో చిరుత పాత్ర ఎక్కువగా ఉంటుంది. గతంలో భారతదేశంలో చిరుతల సంతతి ఎక్కువగా ఉండేది. జీవ వైవిధ్య పరిరక్షణ కోసం చిరుతలు అంతరించిపోకుండా చూసి గతంలో మాదిరిగా వీటి సంతతిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గతంలో చిరుతలు సంతరించిన ప్రాంతాలను పునరుద్ధరించడం,జీవ వైవిధ్యాన్ని రక్షించి, జీవ వైవిధ్య క్షీణత వల్ల నష్టాలను నివారించడం ప్రధాన లక్ష్యంగా ప్రాజెక్టు అమలు జరుగుతుంది.

ఇతర వన్య ప్రాణులతో పోల్చి చూస్తే చిరుతల వల్ల ప్రజలకు ఎక్కువగా నష్టం కలగదు. మనుషులు, పెద్ద పశువులపై చిరుతలు సాధారణంగా దాడి చేయవు. జంతువులను వేటాడి జీవించే చిరుత జాతికి పూర్వ వైభవం తీసుకు రావడం వల్ల పర్యావరణ పరంగా అనేక ప్రయోజనాలు కలుగుతాయి. వన్యప్రాణుల ఆవాసాల (గడ్డి భూములు, పొదలు మరియు బహిరంగ అటవీ పర్యావరణ వ్యవస్థ) మెరుగైన నిర్వహణ మరియు పునరుద్ధరణ కు దోహదపడతాయి. చిరుత వేటాడి సంహరించే వన్య ప్రాణుల సంఖ్య పెరుగుతుంది. పర్యావరణ వ్యవస్థలో దిగువ స్థాయిలో కనిపించే వన్య జాతుల పరిరక్షణ సాధ్యమవుతుంది. జీవ వైవిధ్య పరిరక్షణలో పెద్ద వన్యప్రాణి గా గుర్తింపు పొందిన చిరుత కీలకంగా ఉంటుంది.

చిరుతలు సంచరించి జీవించడానికి అనువైన పరిస్థితులను అభివృద్ధి చేయడం లక్ష్యంగా భారతదేశంలో చిరుత పునరుద్ధరణ ప్రాజెక్ట్ జరుగుతుంది. జీవించి, అభివృద్ధి చెందడానికి దోహదపడే కల్పించినప్పుడు పెద్ద పిల్లి జాతికి చెందిన చిరుతల సంఖ్య పెరుగుతుంది. ప్రాజెక్టు ద్వారా దేశంలో చిరుత జాతి అభివృద్ధికి అవసరమైన పరిస్థితులు, వాతావరణాన్ని కల్పించడం ద్వారా గతంలో చిరుతలు సంచరించిన ప్రాంతాలు పరిరక్షించబడతాయి. దీనితో ప్రపంచ స్థాయిలో పర్యావరణ పరిరక్షణకు జరుగుతున్న ప్రయత్నాలకు భారతదేశం చిరుతల ద్వారా తన సహకారాన్ని అందించి లక్ష్య సాధనకు తన వంతు సహకారం అందించి గలుగుతుంది. చిరుత సంరక్షణ ప్రాజెక్టును అమలు చేసేందుకు అనువైన ప్రాంతాన్ని గుర్తించేందుకు 2010-2012 మధ్య పది ప్రాంతాల్లో సర్వే జరిగింది. అంతర్జాతీయ ప్రకృతి పరిరక్షణ సమితి రూపొందించిన మార్గదర్శకాలు, భౌగోళిక పరిస్థితులు, జన్యుశాస్త్రం, సామాజిక - ఆర్థిక అంశాలు, ప్రజల జీవనోపాధి అంశాల ఆధారంగా సర్వే జరిగింది. మధ్యప్రదేశ్ లోని కునో నేషనల్ పార్కులో చిరుత జాతిని ప్రవేశపెట్టడానికి అనువైన పరిస్థితులు ఉన్నాయని గుర్తించారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో ఆసియా జాతికి చెందిన సింహాలను ప్రవేశపెట్టి వాటి సంరక్షణకు అవసరమైన ఏర్పాట్లను కల్పించారు. అతి తక్కువ ఖర్చుతో ఇబ్బందులు లేకుండా కునో నేషనల్ పార్కులో చిరుత జాతిని ప్రవేశపెట్టవచ్చునని నిర్ధారించారు.

దక్షిణ ఆఫ్రికాలో (దక్షిణ ఆఫ్రికా, నమీబియా,బోట్స్వానా, జింబాబ్వే) ప్రాంతాల్లో చిరుతలు ఎక్కువగా జీవిస్తున్నాయి. ఈ ప్రాంతాల వాతావరణ పరిస్థితులను కునో నేషనల్ పార్కులో నెలకొన్న వాతావరణ పరిస్థితులతోమాక్సిమమ్ ఎంట్రోపీ మోడల్‌లనువిధానాలను ఉపయోగించి అధ్యయనం చేయడం జరిగింది. రెండు ప్రాంతాల వాతావరణ పరిస్థితులు దాదాపు ఒకే విధంగా ఉన్నాయని అధ్యయనంలో వెల్లడైంది. దీంతో కునో నేషనల్ పార్కులో చిరుత జాతి అభివృద్ధి చెందేందుకు అనువైన పరిస్థితులు ఉన్నాయని నిపుణులు అంటున్నారు.

అంతర్జాతీయ ప్రకృతి పరిరక్షణ సమితి రూపొందించిన మార్గదర్శకాలు, వేటాడి జీవించడానికి అనువైన పరిస్థితులు, కునో నేషనల్ పార్క్ సామర్థ్యం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని కునో నేషనల్ పార్క్ లో చిరుతలను ప్రవేశపెట్టేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం అయ్యింది.

ప్రస్తుతానికి కునో నేషనల్ పార్కులో 21 చిరుతలను ప్రవేశ పెట్టడానికి అవసరమైన సౌకర్యాలు ఉన్నాయి. మరిన్ని సౌకర్యాలను కల్పించడం ద్వారా పార్కులో 36 చిరుతల సంరక్షణకు అవకాశం కలుగుతుంది. చిరుతలు తమకు అవసరమైన ఆహారాన్ని పొందడానికి వీలుగా ఇతర వన్య ప్రాణుల అభివృద్ధి కోసం కునో నేషనల్ పార్కు మిగిలిన భాగాన్ని (1,280 చదరపు కిలోమీటర్లు) అభివృద్ధి చేయడం ద్వారా చిరుతల సంఖ్యని మరింత ఎక్కువ చేయవచ్చు.

భారతదేశంలో చిరుత పునరుద్ధరణ కార్యక్రమానికి అవసరమైన ఆర్థిక మరియు పరిపాలనా సహకారాన్ని నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ ద్వారా కేంద్ర పర్యావరణ, అటవీ, పర్యావరణ మార్పుల మంత్రిత్వ శాఖ సమకూరుస్తుంది.కార్పొరేట్ల సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) ద్వారా ప్రభుత్వం, కార్పొరేట్ ఏజెన్సీల భాగస్వామ్యం రాష్ట్ర మరియు కేంద్ర స్థాయిలో అదనపు నిధుల కోసం ప్రయత్నాలు జరుగుతాయి. వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఐఐ), జాతీయ మరియు అంతర్జాతీయ /చిరుత నిపుణులు/ఏజెన్సీలు ఈ కార్యక్రమానికి సాంకేతిక మరియు విజ్ఞాన సహాయాన్ని అందిస్తాయి.చిరుత పునరుద్ధరణ, సంరక్షణ ప్రాజెక్టు విజయం సాధించేలా చూసేందుకు కేంద్ర పర్యావరణ, అటవీ, పర్యావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ, వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర అటవీ శాఖ అధికారులకు ఆఫ్రికాలోని చీతా పరిరక్షణ కేంద్రాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. చిరుతల అభివృద్ధి, సంరక్షణ కార్యక్రమాల్లో పాల్గొనే భారతదేశానికి చెందిన నిబ్బంది, అధికారులకు ఆఫ్రికాకు చెందిన నిపుణులు శిక్షణ ఇస్తారు.

చిరుతల సంరక్షణ బాధ్యతను కునో నేషనల్ పార్క్ స్వీకరిస్తుంది. సంరక్షణ, అభివృద్ధి అంశాలపై నిపుణులు చేపడతారు. స్థానిక గ్రామాల ప్రజలు కార్యక్రమంలో పాల్గొనేలా చూసేందుకు వివిధ అవగాహన కార్యక్రమాలు అమలు జరుగుతాయి. సంరక్షణ కార్యక్రమంలో సర్పంచులు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు, మత పెద్దలు, స్వచ్ఛంద సేవా సంస్థలకు స్థానం కల్పిస్తారు. వన్య ప్రాణుల సంరక్షణ కోసం అటవీ శాఖ అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించి, ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు పాఠశాలలు,కళాశాలలు,గ్రామాల్లో కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందుతుంది. దీనికోసం "చింటూ చిరుత" అనే స్థానిక మస్కట్‌తో ప్రచార, అవగహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. చిరుత-మానవ సంబంధాలకు సంబంధించిన సమాచారాన్ని వ్యాప్తి చేయాలని కునో నేషనల్ పార్క్ చుట్టుపక్కల నియోజకవర్గాలకు చెందిన రాష్ట్ర అధికారులు, శాసనసభకు ఎన్నికైన ప్రజా ప్రతినిధులను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి కోరారు.

2020లో సుప్రీంకోర్టు జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా, సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల కమిటీ సలహాలు, సూచనలు, మార్గదర్శకాలకు లోబడి భారతదేశంలో చిరుతలు తిరిగి ప్రవేశపెట్టి అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని జాతీయ పులుల సంరక్షణ సంస్థ, కేంద్ర పర్యావరణ, అటవీ, పర్యావరణ మార్పుల మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తున్నాయి.

'స్వావలంబన్' - భారత నావికాదళం మొట్ట మొదటి నావల్ ఇన్నోవేషన్ అండ్ ఇండిజెనైజేషన్ సెమినార్

న్యూఢిల్లీ, జులై 21: 2022 జూలై 18-19 తేదీల్లో న్యూఢిల్లీలో నావల్ ఇన్నోవేషన్ అండ్ ఇండిజెనైజేషన్ ఆర్గనైజేషన్ (ఎన్ఐఐఓ) తొలి సెమినార్ 'స్వావలంబన్ ' జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ హాజరయ్యారు. రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్ నాథ్ సింగ్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు.

రెండు రోజుల పాటు జరిగిన సెమినార్ లో నావికాదళ సిబ్బందితో పాటు విద్యావేత్తలు, పారిశ్రామిక రంగ ప్రముఖులు, విధాన నిర్ణేతలు, మేధావులు, విద్యార్థులు ,సీనియర్ ప్రభుత్వ అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కమాండ్ హెడ్ క్వార్టర్స్, నేవీ అవుట్ లయింగ్ విభాగాల సిబ్బంది కూడా దేశవ్యాప్తంగా నిర్దేశించిన ఆడిటోరియంలలో ఆన్ లైన్ ద్వారా పాల్గొన్నారు.

రియర్ అడ్మిరల్ వినీత్ మెక్ కార్తీ, అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ (స్టాఫ్ అవసరాలు) స్వాగతోపన్యాసంతో ఉదయం ప్రారంభ సెషన్ ప్రారంభమైంది, దీని తరువాత రక్షణ కార్యదర్శి డాక్టర్ అజయ్ కుమార్ ప్రసంగించారు. వైస్ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ ఎస్ఎన్ ఘోర్మేడ్ కీలకోపన్యాసం చేశారు. ప్రెసిడెంట్ సిడ్ఎమ్ (సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మాన్యుఫాక్చరర్స్) పరిశ్రమ దృక్పథాన్ని అందించారు.ఎంఒయుల మార్పిడి, ఇండియన్ నేవల్ డైరెక్టరీ ఆఫ్ ఇండస్ట్రీ పార్టనర్స్ (ఐఎన్ డిఐపి) విడుదల కూడా ప్రారంభ సెషన్ లో చేపట్టారు.

తొలి రోజున నిర్దిష్ట ఇతివృత్తాలతో నాలుగు ఇంటరాక్టివ్ సెషన్ లు జరిగాయి. ఇన్నోవేషన్ పై సెషన్ భారతీయ నావికాదళంలోకి సముచిత టెక్నాలజీ అన్వయింపును వేగవంతం చేయడంలో పరిశ్రమ, అకాడెమియా , పాలసీ పాత్రను పరిశీలించింది. ఇప్పటివరకు ఎన్ ఐ ఐ ఒ ప్రయాణం , ముందుకు సాగే మార్గం గురించి చర్చించారు.నావికాదళ ఆయుధ సంపత్తిపై దృష్టి సారించిన రెండవ ఇంటరాక్టివ్ సెషన్ ఈ సముచిత రంగంలో ఆత్మనిర్భరతను సాకారం చేసుకోవడానికి భారతీయ పరిశ్రమ సామర్థ్యాన్ని ఉపయోగించుకునే మార్గాల గురించి చర్చించింది. విమానయానంపై దృష్టి సారించిన మూడవ సెషన్ అల్గోరిథమిక్ వార్ ఫేర్ శకంలో భవిష్యత్ ఆఫ్ ఏవియేషన్ ను పరిశీలించింది. ఇక చివరి ఇంటరాక్టివ్ సెషన్ లో స్వావలంబన దిశగా స్వదేశీకరణ అనే ఇతివృత్తం తో సాగింది. దేశీయ రక్షణ ఉత్పత్తిని పెంపొందించే మార్గాలు, ముడిపడిన సవాళ్లు, ముందుకు సాగడం గురించి చర్చించారు.

ప్లీనరీ సమావేశానికి గౌరవ ప్రధాన మంత్రితో పాటు ఇతర ప్రముఖులు , సీనియర్ ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిశ్రమ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను ప్రధాన మంత్రి తిలకించారు. ఆటోనమస్ మల్టీ కాప్టర్ డ్రోన్ కేపబుల్ ఆఫ్ క్యారీయింగ్ ఏ ప్యాసింజర్ 'వరుణ' పర్సనల్ ఎయిర్ వెహికల్ డెమోను ప్రధాన మంత్రి వీక్షించారు. రక్షణ పర్యావరణ వ్యవస్థకు అనుభవజ్ఞులు అందిస్తున్న చేస్తున్న సహకారాన్ని నొక్కిచెప్పారు.

ఐడెక్స్ డిస్క్7 (స్ప్రింట్) సవాళ్ల ను ప్రధాన మంత్రి విడుదల చేయడం సెమినార్ కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది.స్ప్రింట్ (ఐడెక్స్, ఎన్ ఐఐఓ , టిడిఎసి ద్వారా ఆర్ అండ్ డి పోల్ వాల్టింగ్ కు మద్దతు ఇవ్వడం) అనేది డిఫెన్స్ ఇన్నోవేషన్ ఆర్గనైజేషన్ (డి ఐ ఒ), ఎన్ ఐ ఐ ఒ మధ్య సహకార ప్రాజెక్ట్, ఇది ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా కనీసం 75 స్వదేశీ టెక్నాలజీలు/ప్రొడక్ట్ లను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

కృత్రిమ మేధస్సు (ఏ ఐ), స్వయంప్రతిపత్త, మానవరహిత వ్యవస్థలు ,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీతో సహా అనేక సముచిత సాంకేతిక రంగాలలో సవాళ్లు విస్తరించాయి. వరుసగా రూ.1.5 కోట్లు, రూ.10 కోట్ల వరకు గ్రాంట్ల కోసం నిబంధనలను కలిగి ఉన్న ఐడెక్స్ డిస్క్ (డిఫెన్స్ ఇండియా స్టార్టప్ ఛాలెంజ్) ,ప్రైమ్ కేటగిరీల కింద సవాళ్లను పరిగణనలోకి తీసుకుంటారు.అంతేకాకుండా, ఐడెక్స్ ఓపెన్ ఛాలెంజ్ కేటగిరీ కింద ఆవిష్కర్తలు , స్టార్టప్ లు సమర్పించిన సుమోటో ప్రతిపాదనలను కూడా స్ప్రింట్ కింద పరిగణనలోకి తీసుకుంటున్నారు.

ప్రతిష్టాత్మక టైమ్ లైన్ లు చేరుకున్నట్లుగా ధృవీకరించడం కోసం బహుళ స్థాయిల మానిటరింగ్ అమలు చేస్తారు. ఈ కేసుల సన్నిహిత సమన్వయం, , నిరంతర పర్యవేక్షణ కోసం ఎన్ ఐఐఓ, డిఐఓ ద్వారా కాంటాక్ట్ పాయింట్ లు గుర్తించారు. దీనికి అదనంగా, వైస్ చీఫ్ ఆఫ్ ది నేవల్ స్టాఫ్ అధ్యక్షతన గలఎన్ ఐఒ వర్కింగ్ గ్రూప్ ,నావల్ టెక్నాలజీ యాక్సిలరేషన్ కౌన్సిల్ (ఎన్ టిఎసి) ద్వారా నియతానుసారంగా సమీక్షలు జరుగుతాయి.రెండవ రోజు సెమినార్ ప్రభుత్వ విస్పష్ట దార్శనిక సాగర్ (ప్రాంతంలో అందరికీ భద్రత ,వృద్ధి) కు అనుగుణంగా హిందూ మహాసముద్ర ప్రాంతం (ఐఒఆర్) కు ఔట్ రీచ్ పై దృష్టి పెట్టింది. స్నేహపూర్వక విదేశాలకు వారి 'ఎగుమతి సిద్ధంగా' ఉత్పత్తులను ప్రదర్శించడానికి పరిశ్రమకు అవకాశం కల్పించారు. సెమినార్ ఈ భాగాన్ని న్యూఢిల్లీలోని ఐఒఆర్ దేశాల డిఫెన్స్ అటాచ్ లు వీక్షించగా, విదేశాలలో నియమితులైన భారత నావికాదళ అధికారులు భాగస్వామ్యం కోసం వారి పోస్టింగ్ దేశాలతో సమన్వయం చేశారు. ఇరవై ఐదు దేశాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఈ మొట్ట మొదటి సెమినార్ పరిధి , ఉద్దేశం రెండింటి శ్రీపరంగా 'చారిత్రాత్మ కమైనది', రక్షణలో స్వావలంబన దిశగా నావికాదళంలో ఇది ఒక కొత్త అధ్యాయానికి, ఆత్మనిర్భర్ భారత్ కు తెర తీస్తుంది.

సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా నిలిచింది : ఎమ్మెల్యే చల్లా

వరంగల్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధిలోని ఆదర్శ నగర్ గ్రామంలో రూ.3 కోట్ల 75లక్షలతో పలు అభివృద్ధి పనులకు పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఎమ్మెల్యేకు డివిజన్ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాదాపు రూ.4కోట్లతో ఆదర్శనగర్ గ్రామంలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభం చేసుకోవడం జరిగిందన్నారు. రూ.1కోటితో మరికొన్ని పనులు త్వరలోనే ప్రారంభించుకోబుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అనతికాలంలోనే ప్రపంచ దేశాలకు తెలిసేలా చేసిన ఘనత మన సీఎం కేసీఆర్ కి దక్కుతుందన్నారు. దేశంలోనే సీఎం పాలనలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందుకు గ్రామాలు ఏ విధంగా ఉన్నాయో ఒకసారి రాష్ట్ర ప్రజలు,యువత ఆలోచించాలన్నారు. ముందు ముందు మరింత అభివృద్ధిలో దూసుకెళ్లాడానికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పల్లెకాలం వస్తే చెరువుల తవిలీన గ్రామాల అభివృద్ధి విషయంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని తెలిపారు.అలాగే ఎన్ని నిధులైన కేటాయించడానికైనా వారు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి తెరాస ప్రభుత్వం కృషి చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్ష పార్టీల నాయకులు చేసే తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి బడుగు, బలహీన వర్గాలకు ఎంతో దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, యువ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర బృందం..

వరంగల్, జులై 21: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, దెబ్బతిన్న ఇళ్లు, రహదారులతో పాటు వివిధ శాఖలకు జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు నలుగురు సభ్యుల కేంద్ర బృందం గురువారం జిల్లాలో వరద ముంపుకు గురైన ప్రాంతాలలో పర్యటిస్తుంది. మొదట జిల్లాలోని గణపురం మండలం చెల్పూర్ లోని జెన్ కో గెస్ట్ హౌస్ చేరుకున్నారు. జెన్ కో గెస్ట్ హౌస్‌లో వరదల కారణంగా దెబ్బతిన్న, నష్టపోయిన వివరాలను కేంద్ర బృందానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా వివరించారు.

గోదావరి నదికి ఇంత పెద్ద ఎత్తున వరదలు రావడం ఇదే తొలిసారి అని అన్నారు. ఈ నెల 10,11 తేదీలలో అసాధారణ రీతిలో, మహాముత్తారం మండలంలో వర్షం కురిసింది అని అన్నారు. జిల్లాలో పలిమేల, మహాదేవ్ పూర్, మహా ముత్తరం, కాటారం, మలహార్ రావు, భూపాలపల్లి మండలాలు వరదల వల్ల తీవ్రంగా నష్ట పోయాయని వారికీ వివరించారు. వరదలు వల్ల ఎటువంటి మానవ నష్టం జరగలేదని అన్నారు. 251 జంతువులు చనిపోయాయని తెలిపారు. ఎన్డీఆర్ ఎఫ్ సహాయంతో వరద ప్రభావిత గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టి నట్లు కలెక్టర్ కేంద్ర బందానికి వివరించారు. అనంతరం జిల్లాలోని మహాముత్తారం మండలం దౌత్ పల్లి గ్రామంలో 75 మంది రైతులు 110 ఎకరాలలో పత్తి చేలలో ఇసుక మెటల్ పేరుకుపోయి పంట నష్టం వాటిలిందని రైతులు కేంద్ర బృందానికి మొర పెట్టుకున్నారు.

సింగూరు ప్రాజెక్టు తగ్గిన వరద..



సంగారెడ్డి, జులై 21 (నేటినిజం ప్రతినిధి): సింగూరు ప్రాజెక్టుకు వదర తగ్గుము

వరద ముంపు గ్రామాలను సందర్శించిన భద్రాచలం ఏఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం, జులై 21(నేటినిజం ప్రతినిధి) :బుధవారం భద్రాచలం ఏఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ చర్ల మండలంలోని కొత్తగట్ల, లింగాల, కొమ్ముగూడెం, మరియు గంగోలు గ్రామాలను సందర్శించి అక్కడ ముంపుకు గురైన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఎస్పి మాట్లాడుతూ వరద ముంపు బాధితులందరూ ధైర్యంగా ఉండాలని, పోలీసు శాఖ వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. వరద ముంపు బాధితుల గణన ప్రక్రియ జరుగుతుందని, త్వరలోనే ప్రభుత్వం ద్వారా వారికి అందవలసిన సహాయం అందుతుందని తెలియజేసారు. వరద ముంపు బాధితులకు సహాయచర్యలు చేపట్టడంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ .జి ఐపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని తెలియజేసారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

మహబూబాబాద్, జులై 21 (నేటినిజం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన ధనలక్ష్మి పెట్రోల్ బంకును ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖ మంత్రి సందర్శించడం జరిగింది. తరువాత వివిధ గ్రామాలకు చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎంపిపి ఈదురు రాజేశ్వరి, పాలకుర్తి ఆలయ కమిటీ అధ్యక్షుడు వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, తెరాసా మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, తెరాసా మండల నాయకులు శ్రీరాం సుధీర్, స్థానిక ఎంపిటిసి ఏదురునూరి శ్రీనివాస్,ఎంఆర్ఓ రమేష్ బాబు, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ చింతల భాస్కర్,మండల యూత్ నాయకులు కాసాని హరీష్ , వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపిటిసిలు, నాయకులూ తదితరులు పాల్గొన్నారు

ఖతర్‌లో అమానుష ఘటన.. కుక్కలపై కాల్పులు..

ఖతర్, జులై 21:ఖతర్‌లో జరిగిన ఓ అమానుష ఘటన వెలుగులోకి వచ్చింది. ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా 29 మూగజీవాలను కడతేర్చారు ఇద్దరు కిరాతకులు. ఓ చిన్నారిని కుక్క కరిచిందనే నెపంతో దాదాపు 29 వీధి కుక్కలను ఇద్దరు వ్యక్తులు కాల్చి చంపారు. ఈ దారుణం ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఖతర్ దేశంలోని దోహాలో నివసిస్తున్న ఓ వ్యక్తి కుమారుడిపై కుక్క దాడిచేసి, గాయపరిచింది. ఆ తర్వాత ఇతర కుక్కలన్నీ సమీపంలోని ఓ ఫ్యాక్టరీలోకి ప్రవేశించాయి. వెంటనే ఇద్దరు వ్యక్తులు ఆయుధాలతో ఆ ఫ్యాక్టరీలోకి ప్రవేశించారు. అక్కడున్న సెక్యూరిటీ గార్డును తమ వద్దనున్న ఆయుధాలతో బెదిరించి, లోపలికి ప్రవేశించి అక్కడున్న కుక్కలపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు.

సెక్యూరిటీ సిబ్బంది కాల్పులను ఆపడానికి ప్రయత్నించినా వారిని కూడా బెదిరించారు. ఈ ఘటనలో వీధికుక్కలు 29 మృతి చెందగా, మరికొన్ని తీవ్రంగా గాయపడ్డాయి. మరణించిన వాటిలో చిన్నచిన్న పిల్లలు కూడా వున్నాయని, అవి ఎంతో ముద్దుగా, స్నేహపూర్వకంగా వుంటాయని స్థానికులు అంటున్నారు. నిజానికి అదిడశునక సంరక్షణ కేంద్రం. అక్కడ నివసించే కుక్కలు ఎవరికీ హాని తలపెట్టవని, అవి చాలా స్నేహపూర్వకంగా ఉంటాయని, వాటిని అందరూ ఇష్టపడతారని, అటువంటి కుక్కలను ఆయుధాలతో కాల్చి చంపడాన్ని నెటిజన్లు, జంతు ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జయశంకర్ జిల్లాలో పర్యటించిన కేంద్ర బృందం

జయశంకర్ భూపాలపల్లి, జులై 21: జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, ఇండ్లు, రహదారులతో పాటు వివిధ శాఖలకు జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు నలుగురు సభ్యుల కేంద్ర బృందం గురువారం జిల్లాలో పర్యటించింది. ముందుగా జెన్ కో గెస్ట్ హౌస్‌లో వరదల కారణంగా నష్టపోయిన వివరాలను కేంద్ర బృందానికి కలెక్టర్ భవేష్ మిశ్రా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

గోదావరి నదికి ఇంత పెద్ద ఎత్తున వరదలు రావడం ఇదే తొలిసారి అని అన్నారు. ఈ నెల 10,11 తేదీలలో అసాధరణ రీతిలో మహాముత్తారం మండలంలో వర్షం కురిసిందని వారికి వివరించారు. పలిమెల, మహదేవ్ పూర్, మహా ముత్తారం, కాటారం, మల్హార్ రావు, భూపాలపల్లి మండలాలు వరదల వల్ల తీవ్రంగా నష్ట పోయాయని వివరించారు.

కాగా, వరదల వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు. 251 జంతువులు చనిపోయాయని వెల్లడించారు. ఔఖీఈ సహాయంతో వరద ప్రభావిత గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టి నట్లు కలెక్టర్ కేంద్ర బృందానికి వివరించారు.

కామన్ వెల్త్ గేమ్స్ 2022లో పాలు పంచుకోనున్న భారతదేశం జట్టు సభ్యులతో సమావేశమైన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జులై 21: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కామన్ వెల్త్ గేమ్స్ (సిడబ్ల్యుజి) 2022 లో పాలుపంచుకోవడం కోసం సిద్ధం గా ఉన్న భారతదేశ జట్టు సభ్యుల తో ఈ రోజు న వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా భేటీ అయ్యారు. ఈ కార్యక్రమాని కి అటు క్రీడాకారులు/ క్రీడాకారిణులు, ఇటు వారి కోచ్ లు కూడా హాజరు అయ్యారు. యువజన వ్యవహారాలు, క్రీడలు, సమాచారం- ప్రసార శాఖ కేంద్ర మంత్రి శ్రీ అనురాగ్ సింహ్ ఠాకుర్ తో పాటు క్రీడల కార్యదర్శి కూడా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

అంతర్జాతీయ చదరంగ దినం సందర్భం లో ప్రధాన మంత్రి కామన్ వెల్త్ గేమ్స్ తాలూకు భారతదేశం జట్టు కు శుభాకాంక్షల ను తెలియజేశారు. చెస్ ఒలింపియాడ్ జులై 28వ తేదీ నాటి నుంచి తమిళ నాడు లో జరుగనుంది. వారు వారి కంటే ముందటి క్రీడాకారులు సాధించిన విధం గానే భారతదేశం గర్వపడేటట్టు చేయాలని ఆయన ఆకాంక్షించారు. మొట్టమొదటి సారి గా 65 మంది కి పైగా క్రీడాకారులు/ క్రీడాకారిణులు ఈ ఆటల పోటీల లో పాలుపంచుకొంటున్నారని ఆయన తెలియజేస్తూ, వారంతా బ్రహ్మాండమైన ప్రభావాన్ని కలుగజేయాలనే ఆకాంక్ష ను వ్యక్తం చేశారు. వారు "మనసు పెట్టి ఆడాలి, గట్టి కృషి ని చేయాలి, పూర్తి శక్తి తోను, ఎలాంటి ఒత్తిడి కి లోనవకుండాను ఆడాలి సుమా." అంటూ వారి కి ఆయన సూచించారు.

సంభాషణ సాగిన క్రమం లో, మహారాష్ట్ర క్రీడాకారుడు శ్రీ అవినాశ్ సాబ్ లే యొక్క జీవితానుభవాన్ని గురించి, మరి సియాచిన్ లో భారతీయ సైన్యం లో ఆయన పని చేసిన కాలాన్ని గురించి ప్రధాన మంత్రి అడిగి తెలుసుకొన్నారు. భారతీయ సైన్యం లో తాను పని చేసిన నాలుగు సంవత్సరాల కాలం లో ఎంతో నేర్చుకోగలిగినట్లు శ్రీ సాబ్ లే జవాబిచ్చారు. భారతీయ సైన్యం నుంచి తాను పొందిన శిక్షణ, తాను అలవరచుకున్న క్రమశిక్షణ లతో తాను ఏ రంగం లో అడుగిడినప్పటికీ కూడాను అందులో రాణించడాని కి తన కు తోడ్పడుతాయి అని ఆయన అన్నారు. సియాచిన్ లో పని చేస్తూ స్టీపల్ చేజ్ ఫీల్డ్ నే ఎందుకు ఎంచుకొన్నదీ చెప్పాలంటూ ప్రధాన మంత్రి అడిగారు. దానికి ఆయన ప్రత్యుత్తరాన్ని ఇస్తూ, స్టీపల్ చేజ్ అనేది అవరోధాల ను అధిగమించడానికి సంబంధించిందని, తాను సైన్యం లో అదే విధమైనటువంటి శిక్షణ ను స్వీకరించానని పేర్కొన్నారు. అంత వేగం గా బరువు ను తగ్గించుకొన్న తాలూకు శ్రీ సాబ్ లే యొక్క అనుభవాన్ని గురించి ప్రధాన మంత్రి వాకబు చేశారు. దానికి ఆయన సమాధానాన్ని ఇస్తూ, సైన్యం తాను క్రీడల లో చేరడాని కి ప్రేరణ ను ఇచ్చిందని, మరి శిక్షణ పొందడానికి అదనపు సమయం తనకు చిక్కిందని, అది బరువు ను తగ్గించుకోవడం లో సాయపడిందని వివరించారు.

పశ్చిమ బంగాల్ కు చెందిన శ్రీ అచింత శులీ తో కూడా ప్రధాన మంత్రి మాట్లాడారు. శ్రీ శులీ 73 కిలో గ్రాముల కేటగిరి లో పాల్గొనే ఒక వెయిట్ లిఫ్టర్. శ్రీ శులీ తనకు ఉన్న శాంత స్వభావాని కి మరియు తన వెయిట్ లిఫ్టింగ్ క్రీడ కు మధ్య సమతుల్యత ను ఏ విధంగా పాటిస్తారో అనే అంశాన్ని ప్రధాన మంత్రి అడిగి తెలుసుకోగోరారు. శ్రీ అచింత శులీ బదులిస్తూ, తాను క్రమం తప్పక యోగ ను అభ్యసిస్తుంటానని, అదే తన మనస్సు ను శాంతం గా ఉంచడం లో దోహదపడుతున్నట్లు వెల్లడించారు. శ్రీ శులీ కుటుంబ వివరాల ను గురించి ప్రధాన మంత్రి అడుగగా, తనకు తల్లి గారు మరియు పెద్ద అన్నయ్య ఉన్నారని, వారు తనకు ఎల్లవేళలా అండగా ఉంటారని శ్రీ శులీ చెప్పారు. క్రీడ లో అయ్యే గాయాల ను గురించిన వివరాల ను తెలియజేయవలసింది గా కూడా ప్రధాన మంత్రి ఆయన ను అడిగారు. గాయాలు అనేవి ఆట లో ఒక భాగం, మరి వాటిని అతి జాగ్రత్త గా నయం చేసుకొంటూ ఉంటాను అంటూ శ్రీ శులీ సమాధానమిచ్చారు. గాయాని కి దారితీసిన పొరపాట్లు ఎలాంటివి అనేవి కూడా తాను విశ్లేషించుకొంటూ ఉంటానని, భవిష్యత్తు లో గాయాలు కాకుండా తగిన జాగ్రత చర్యల ను తీసుకొంటూ ఉంటానని కూడా శ్రీ శులీ అన్నారు. శ్రీ శులీ ప్రయాస లు ఫలప్రదం కావాలని ప్రధాన మంత్రి శుభాకాంక్షల ను వ్యక్తం చేశారు. అంతేకాకుండా, శ్రీ అచింతా శులీ ప్రస్తుతం చేరుకొన్న స్థానాని కి చేరుకొనేలా ఆయనకు అవసరపడ్డవి అన్నీ సమకూర్చిన ఆయన కుటుంబానికి ప్రత్యేకించి ఆయన మాతృమూర్తి ని మరియు సోదరుడి ని ప్రధాన మంత్రి ప్రశంసించారు.

కేరళ కు చెందిన బాడ్ మింటన్ క్రీడాకారిణి త్రీసా జాలీ గారి తో ప్రధాన మంత్రి సంభాషించారు. జాలీ గారు మీరు కన్నూర్ లో ఉంటారు కదా, అక్కడ ఫుట్ బాల్ కు, వ్యవసాయాని కి చక్కనైన ఆదరణ ఉంది. మీరేమో బాడ్ మింటన్ ను ఎంచుకొన్నారు, ఇలా ఎందుకు? అంటూ ప్రధాన మంత్రి ఆరా తీశారు. దీనికి ఆమె బదులిస్తూ, తాను ఈ క్రీడ వైపు మొగ్గు చూపేందుకు ప్రేరణ తన తండ్రి గారి వద్ద నుంచే లభించింది అని పేర్కొన్నారు. గాయత్రి గోపిచంద్ గారి తో ఆమె స్నేహాన్ని గురించి, అలాగే (క్రీడా) మైదానం లో భాగస్వామ్యాన్ని గురించి చెప్పాలంటూ జాలీ గారి ని ప్రధాన మంత్రి అడిగారు. ఫీల్డ్ పార్ట్ నర్ తో చక్కని స్నేహబంధం అనేది ఆట లో తనకు సాయపడుతున్నదని జాలీ బదులిచ్చారు. (స్వదేశాని కి) తిరిగి వచ్చినప్పుడు ఏయే విధాలు గా వేడుకల ను జరుపుకోవాలని అనుకొంటున్నారు? అని కూడా ఆమె ను ప్రధాన మంత్రి అడిగారు.

ఝార్ ఖండ్ కు చెందిన హాకీ క్రీడాకారిణి సలీమా టేటే గారి తో ప్రధాన మంత్రి మాట్లాడారు. హాకీ రంగం లో ఆమె తండ్రి గారి యొక్క మరియు ఆమె యొక్క ప్రస్థానాలను గురించి చెప్పాలంటూ ప్రధాన మంత్రి అడిగారు. తన తండ్రి హాకీ క్రీడ ను ఆడుతూ ఉండగా చూసిన తాను ఆయన వద్ద నుంచి స్ఫూర్తి ని పొందినట్లు సలీమా తెలియ జేశారు. టోక్యో ఒలింపిక్ క్రీడోత్సవాల లో ఆడినప్పటి మీ యొక్క అనుభవాన్ని గురించి వెల్లడించండంటూ ప్రధాన మంత్రి ఆమె ను అడిగారు. ఆమె తాను టోక్యో కు వెళ్ళే కంటే ముందు గా ప్రధాన మంత్రి తో జరిగిన మాటామంతీ తనకు ప్రేరణ ను అందించిందన్నారు.

షాట్ పుట్ విభాగం లో పారా ఎథ్ లీట్, హరియాణా కు చెందిన శర్మిల గారి తో ప్రధాన మంత్రి మాట్లాడారు. 34 ఏళ్ళ వయస్సు లో క్రీడ రంగం లో ఒక వృత్తి జీవనాన్ని మొదలు పెట్టాలి అనేటటువంటి ప్రేరణ ఎలా లభించిందని ఆమె ను అడిగి ప్రధాన మంత్రి తెలుసుకో గోరారు. అంతేకాకుండా, రెండేళ్ళ కాలం లోనే ఒక బంగారు పతకాన్ని ఏ విధం గా కైవసం చేసుకొన్నదీ చెప్పండని ఆయన అన్నారు. క్రీడ లు అంటే తనకు బాల్యం నుంచే ఆసక్తి ఉన్నదనే విషయాన్ని శర్మిల గారు చెప్తూ, కుటుంబం ఆర్థిక స్థితి కారణం గా చిన్న వయస్సు లోనే తన కు పెళ్ళి అయిందని, భర్త తన ను ఇబ్బందుల పాలు చేసే వారని వివరించారు. తాను తన ఇద్దరు కుమార్తెలు మనుగడ కోసం తన తల్లితండ్రులపై ఆరు సంవత్సరాల పాటు ఆధారపడవలసి వచ్చిందని ఆమె చెప్పారు. తన బంధువు శ్రీ టేక్ చంద్ భాయి పతాకధారి గా ఉండేవారని, ఆయన తన కు సమర్థన ను అందించారని, ఆయన తనకు రోజు లో ఎనిమిది గంటల సేపు ఎంతో కఠోరమైనటువంటి శిక్షణ ను ఇచ్చారని ఆమె తెలియజేశారు. ఆమె కుమార్తెల ను గురించిన వివరాల ను కూడా ప్రధాన మంత్రి తెలియ జేయవలసింది గా విజ్ఞప్తి చేశారు. శర్మిల ఒక్క తన పుత్రికల కోసమే కాక యావత్తు దేశాని కి కూడాను ఒక ఆదర్శప్రాయమైనటువంటి క్రీడాకారిణి అని ఆయన అన్నారు. తన కుమార్తె క్రీడల రంగం లో ప్రవేశించి, దేశాని కి తోడ్పడాలని తాను కోరుకుంటున్న విషయాన్ని శర్మిల ప్రధాన మంత్రి దృష్టి కి తీసుకువచ్చారు. పూర్వం పారాలింపిక్స్ లో పాల్గొన్న ఆమె కోచ్ టేక్ చంద్ గారి ని గురించి చెప్పండని కూడా ప్రధాన మంత్రి అడిగారు. దీనికి శర్మిల సమాధానమిస్తూ, టేక్ చంద్ భాయి గారు తన యావత్తు వృత్తి జీవనం లో తనకు స్ఫూర్తి మూర్తి గా ఉన్నారని బదులిచ్చారు. శర్మిల కు శిక్షణ ను ఇచ్చే విషయం లో శ్రీ టేక్ చంద్ కనబరచినటువంటి అంకిత భావమే ఆమె ను క్రీడల లో పోటీ పడేటట్లుగా ప్రేరణ ను ఇచ్చిందని ఆమె అన్నారు. ఆమె వృత్తి జీవనాన్ని ప్రారంభించిన వయస్సు లో ఇతరులు అయితే గనక పట్టు ను వదలి వేసే వారు అని ప్రధాన మంత్రి అన్నారు. శర్మిల కు విజయం దక్కాలని కోరుకుంటూ, మరి కామన్ వెల్త్ గేమ్స్ లో ఆమె చక్కగా రాణించాలంటూ ప్రధాన మంత్రి శుభ కామనల ను వ్యక్తం చేశారు.

అండమాన్- నికోబార్ కు చెంది ఒక సైకిలిస్టు శ్రీ డేవిడ్ బెక్ హమ్ తో ప్రధాన మంత్రి మాట్లాడారు. ప్రసిద్ధ ఫుట్ బాల్ క్రీడాకారుని పేరు నే కలిగి ఉన్న మీకు ఫుట్ బాల్ అంటే మక్కువేనా చెప్పండి అంటూ ప్రధాన మంత్రి అడిగారు. దీనికి శ్రీ డేవిడ్ జవాబిస్తూ, ఫుట్ బాల్ అంటే తనకు ఇష్టమని, అయితే అండమాన్ లో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలు ఆ క్రీడ ను అనుసరించేందుకు తనకు అవకాశాన్ని ఇవ్వలేదని తెలిపారు. ఈ క్రీడ ను అంత సుదీర్ఘ కాలం పాటు అనుసరించడానికి మిమ్మల్ని ప్రేరేపించింది ఏమిటంటారు? అంటూ ప్రధాన మంత్రి ఆయన ను ప్రశ్నించారు. దీనికి ఆయన ప్రతిస్పందిస్తూ తన చుట్టుపక్కల ఉన్న వ్యక్తులే తనకు అమిత ప్రేరణ ను అందించారని చెప్పారు. 'ఖేలో ఇండియా' ఏ విధం గా మీకు సాయపడింది అంటూ ప్రధాన మంత్రి ఆయన ను అడిగారు. 'ఖేలో ఇండియా' తోనే తన ప్రయాణం మొదలైందని, అంతేకాకుండా, 'మన్ కీ బాత్' ('మనసు లో మాట') కార్యక్రమం లో ప్రధాన మంత్రి తన ను గురించి మాట్లాడడం సైతం తనకు ప్రేరణ ను అందించిందని శ్రీ డేవిడ్ చెప్పారు. సునామి లో మీ తండ్రి గారు ప్రాణాల ను కోల్పోయినప్పటికీ, అటు తరువాత కొద్ది కాలానికే మీ తల్లి గారిని కూడా మీరు కోల్పోయినప్పటికీ మీరు లక్ష్యం దిశ గా దూసుకు పోతున్నందుకు గాను ఇవే అభినందనలు అంటూ ఆయన ను ప్రధాన మంత్రి ప్రశంసించారు.

సంభాషణ ముగిసిన అనంతరం క్రీడాకారుల ను, క్రీడాకారిణుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగించారు. పార్లమెంటు సమావేశాలతో తీరిక లేకుండా ఉన్న కారణం గా వారి తో తాను ముఖాముఖి బేటీ కాలేక పోతున్నానన్నారు. వారు (స్వదేశానికి) తిరిగి వచ్చిన తరువాత వారితో కలసి వారి విజయాన్ని ఒక వేడుక గా తప్పక జరుపుకొందాం అంటూ వారికి ఆయన మాట ఇచ్చారు.

ప్రస్తుత కాలం ఒక రకం గా భారతదేశ క్రీడల చరిత్ర లో ఒక విధం గా అత్యంత ముఖ్యమైనటువంటి కాలం అని చెప్పాలని ప్రధాన మంత్రి అన్నారు. ఇవాళ క్రీడాకారుల లో ఉత్సాహం అధికం గా ఉంది, వారికి లభిస్తున్నటువంటి శిక్షణ కూడా అంతకంతకు మెరుగుపడుతున్నది; ఆటల పట్ల దేశం లో ఉన్న వాతావరణం సైతం భలే బ్రహ్మాండం గా ఉంది అని ఆయన అన్నారు. మీరంతా నూతన శిఖరాల ను అధిరోహిస్తున్నారు. కొత్త కొత్త శిఖరాల ను నెలకొల్పుతున్నారు అని ఆయన అన్నారు.

ఎవరైతే మొట్టమొదటి సారి గా అంతర్జాతీయ మైదానం లోకి అడుగు పెడుతున్నారో, వారిని ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, కేవలం మైదానం మారింది, అంతేగాని ఉత్సాహం మరియు సఫలత పట్ల గాఢత లో ఎలాంటి మార్పు లేదు అని పేర్కొన్నారు. "లక్ష్యమల్లా త్రివర్ణ పతాకం రెపరెపలాడుతుంటే దానిని చూడడమూ, జాతీయ గీతం ఆలాపన జరుగుతూ ఉంటే ఆ ధ్వని ని వినడమూ ను. దీని కోసం ఒత్తిడి కి లోను కావద్దు, చక్కని ఆట ను, బలమైన ఆట ఆడడం ద్వారా ప్రభావాన్ని ప్రసరింప చేయాలి" అని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యం తాలూకు 75 సంవత్సరాల ను దేశం ఒక ఉత్సవం గా జరుపుకొంటూ ఉన్న కాలం లో క్రీడాకారులు, క్రీడాకారిణులు కామన్ వెల్త్ గేమ్స్ కు వెళ్తున్నారని, వారు వారి అత్యుత్తమమైనటువంటి ఆట తీరు ను కనబరుస్తారని, అది దేశాని కి ఒక బహుమతి అవుతుందని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. ప్రత్యర్థి ఎవరు అనేది పెద్ద తేడా గా ఉండదు అని ఆయన స్పష్టం చేశారు. క్రీడాకారులు, క్రీడాకారిణులు అందరు చక్కని శిక్షణ ను తీసుకొన్నారు. మరి ప్రపంచం లో అత్యుత్తమమైన సదుపాయాలు వారికి లభించాయి అని ప్రధాన మంత్రి చెప్తూ, వారు పొందిన శిక్షణ ను జ్ఞాపకం పెట్టుకొని, మరి వారి యొక్క ఇచ్ఛా శక్తి మీద ఆధారపడాలి అంటూ ప్రధాన మంత్రి ఉద్బోధించారు. క్రీడాకారులు, క్రీడాకారిణులు సాధించినది తప్పక స్ఫూర్తి ని ఇచ్చేదే; అయితే, వారు ఇక మీదట సరికొత్త రికార్డుల ను ఏర్పరచడం పైన దృష్టి ని కేంద్రీకరించాలి. దేశం కోసం, దేశ ప్రజల కోసం వారిదైన సర్వశ్రేష్ఠ ప్రదర్శన ను అందించాలనే లక్ష్యాన్ని పెట్టుకోవాలి అని ప్రధాన మంత్రి అన్నారు.

ప్రధానమైన క్రీడా సంబంధిత కార్యక్రమాల లో క్రీడాకారులు, క్రీడాకారిణులు పాలుపంచుకునే సందర్భాల లో ముందస్తు గా వారి కి స్ఫూర్తి ని ఇవ్వడం కోసమని ప్రధాన మంత్రి క్రమం తప్పక చేస్తున్నటువంటి ప్రయత్నాల లో ఒక భాగం గా ఈ సంభాషణ ఉంది. టోక్యో 2020 ఒలింపిక్స్ లో పాలుపంచుకొనే భారతదేశం యొక్క క్రీడాకారుల, క్రీడాకారిణుల జట్టు తోను, టోక్యో 2020 పారాలింపిక్స్ గేమ్స్, కోసం సిద్ధమైన భారతదేశం పారా ఎథ్ లీట్స్ జట్టు తోను ప్రధాన మంత్రి కిందటి సంవత్సరం లో సమావేశమయ్యారు.

క్రీడోత్సవాలు జరుగుతూ ఉన్న కాలం లో సైతం, క్రీడాకారులు, క్రీడాకారిణులు ఏవిధం గా పురోగమిస్తున్నదీ తెలుసుకుంటూ ఉండడం లో ప్రధాన మంత్రి మంచి కుతూహలాన్ని వ్యక్తపరిచారు. అనేక సందర్భాల లో క్రీడాకారులు, క్రీడాకారిణులు సఫలత ను సాధించినప్పుడు గాని, లేదా చిత్తశుద్ధి తో ప్రయత్నాలు చేసినప్పుడు గాని వారిని అభినందించడం కోసం కు ఆయన స్వయంగా ఫోన్ చేసి వారి తో మాట్లాడారు; వారు మరింత గా రాణించేటట్టు గా వారి లో ప్రేరణ ను రగిలిస్తూ వచ్చారు. దీనికి తోడు, వారు దేశాని కి తిరిగి వచ్చిన తరువాత కూడాను ప్రధాన మంత్రి ఆయా క్రీడాకారుల, క్రీడాకారిణుల జట్టుల తో భేటీ అయ్యారు.

కామన్ వెల్త్ గేమ్స్ (సిడబ్ల్యుజి) 2022 జులై నెల 28వ తేదీ మొదలుకొని ఆగస్టు నెల 8వ తేదీ వరకు బర్మింగ్ హమ్ లో జరుగనున్నాయి. మొత్తం 215 మంది క్రీడాకారులు, క్రీడాకారిణులు 19 క్రీడావిభాగాల లో 141 ఈవెంట్స్ లో పాల్గొని, భారతదేశాని కి ప్రాతినిధ్యం వహించనున్నారు.

ఇన్నోవేషన్ ఇండెక్స్.. తెలంగాణకు రెండో ర్యాంక్



భారత ఆవిష్కరణ సూచీల్లో .. తెలంగాణ రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నది. నీతి ఆయోగ్ వైస్ చైర్మెన్ సుమన్ బేరీ ఇవాళ ఇన్నోవేషన్ ఇండెక్స్‌ను రిలీజ్ చేశారు. సీఈవో పరమేశ్వరన్ అయ్యర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్లోబల్ ఇన్నోవేషణ్ ఇండెక్స్ ఆధారంగా ఇండియన్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌ను తీర్చిదిద్దారు. మూడవ సారి నీతి ఆయోగ్ ఈ సూచీలను రిలీజ్ చేసింది. ఈ జాబితాలో కర్నాటక, తెలంగాణ, హర్యానా రాష్ట్రాలు మొదటి మూడు స్థానాలను గెలుచుకున్నాయి. జాతీయ స్థాయిలో ఆవిష్కరణలకు కావాల్సిన సామర్థ్యం, వాతావరణం ఎలా ఉందో గమనించి ఈ ర్యాంకులను ప్రజెంట్ చేస్తారు.వరుసగా మూడవ సారి కర్నాటక టాప్ ప్లేస్‌ను కొట్టేసింది. గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్(జీఐఐ) సూత్రాలకు అనుగుణంగా జాతీయ స్థాయి ఆవిష్కరణ సూచీలను రూపొందించారు. దీని కోసం 66 విశిష్టమైన ఇండికేటర్స్‌ను ప్రవేశపెట్టారు. పెద్ద రాష్ట్రాల క్యాటగిరీలో కర్నాటక టాప్ రాగా, ఈశాన్య, పర్వత ప్రాంతాల క్యాటగిరీలో మణిపూర్, కేంద్ర పాలిత ప్రాంతాల క్యాటగిరీలో చండీఘడ్ ఫస్ట్ వచ్చాయి.

ఏపీ ప్రభుత్వం వద్ద నిధులు సున్నా : నాదెండ్ల

అమరావతి, జులై 21: ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా రామాయపట్నం వద్ద పోర్టు నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ముఖ్యమంత్రికి పోర్టుపై చిత్తశుద్ధి లేదని జనసేన నాయకుడు నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోర్టు నిర్మాణానికి ప్రభుత్వం వద్ద నిధులు కూడా లేవని, 10 శాతం భూసేకరణ కూడా జరపలేదని విమర్శించారు.

పోర్టును కేంద్రమే నిర్మిస్తామంటే సీఎం జగన్ ఎందుకు నాన్‌మేజర్ ప్రాజెక్టుగా నోటిఫై చేశారని ప్రశ్నించారు. కడప స్టీల్‌ప్లాంట్ ఎంవోయును గోప్యంగా ఉంచింది నిజం కాదా అని అన్నారు.

ఇండ్లు కోల్పోయిన వారికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేయూత

కరీంనగర్ , జులై 21: (నేటినిజం ప్రతినిధి): జగిత్యాల నియోజకవర్గం లో భారీ వర్షాలకు ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం తరపున శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఆర్థిక చేయూత అందించారు. సారంగాపూర్ మండల నాగు నూరు,లచ్చాక్క పెట్ గ్రామాల్లో ఇటీవల భారీ వర్షాలకు 6 ఇండ్లు పాక్షికంగా దెబ్బతినగా తక్షణ సహాయంగా ప్రభుత్వం ద్వారా మంజూరైన మొత్తాన్ని లబ్ధిదారులకు ఆయా గ్రామపంచాయతీల వద్ద అందజేశారు. అనంతరం గ్రామాల్లో పలు సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తూ,వర్షాలకు జరిగిన నష్టాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట సారంగాపూర్ మండల ప్రజా ప్రతినిదులు,సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్ లు, నాయకులు, వివిధ హోదాల్లో ప్రజా ప్రతినిదులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతితో గ్రామాల్లో అద్భుత ఫలితాలు : ఎమ్మెల్యే అరూరి

వరంగల్, జులై 21: రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలో పారిశుధ్యం, పచ్చదనంతో పాటు ఆరోగ్య తెలంగాణ నిర్మించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందని తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. హసన్ పర్తి మండలం బైరాన్ పల్లి, ఊఅబె తండా, అర్వపల్లి గ్రామాలలో సుమారు కోటి 36 లక్షలతో చేపట్టిన వైకుంఠ దమాలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డ్, పబ్లిక్ టాయిలెట్స్, అంతర్గత సిసి రోడ్లను ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు. దీనిలో భాగంగా ప్రతీ నెల గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

పల్లె ప్రగతి కార్యక్రమంతో ఇప్పటికే గ్రామాల్లో ఘనమైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని, గ్రామాల్లో అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు గుర్తించి వాటిని పూర్తి చేయాలని అన్నారు. అన్ని గ్రామాల్లో తప్పనిసరిగా వైకుంఠ దామాలు, డంపింగ్ యార్డులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షురాలు ఎల్లవుల లలిత యాదవ్, ఎంపీపీ కేతాపాక సునిత, జెడ్పీటీసీ రెనుకుంట్ల సునిత, వైస్ ఎంపీపీ రత్నాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రమేష్ గౌడ

జస్టిస్ చంద్రయ్య, ఎమ్మెల్యే రసమయికి గౌరవ డాక్టరేట్లు

హైదరాబాద్, జులై 21: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 15వ వార్షికోత్సవం బుధవారం రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ టి.కిషన్‌రావు అధ్యక్షత వహించిగా, గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర్‌రాజన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్నాతకోత్సవ సందర్భంగా రాష్ట్ర మానవ హక్కుల చైర్మన్ జస్టిస్ జి. చంద్రయ్య, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు గౌరవ డాక్టరేట్‌లు ప్రదానం చేశారు. తెలుగు విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డి పూర్తి చేసిన 73 మంది విద్యార్థులకు ఎంఫిల్ పూర్తి చేసిన 21 మంది విద్యార్థులకు బంగారు పతకాలతోపాటు డిగ్రీ పట్టాలను అందజేశారు.

ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై మాట్లాడుతూ తెలుగు సాహిత్యానుశీలనకు కావ్యాన్ని కవిత్వతత్వాన్ని, కావ్య హేతువులను, కావ్య ప్రయోజనాలను సమీక్షించడానికి సంస్కృత లక్షణ గ్రంథాలపై ఆధారపడకుండా తెలుగులో సమగ్రమైన కావ్యతత్వశాస్త్రం అత్యంత అవసరమని అన్నారు. విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య టి.కిషన్‌రావు విశ్వవిద్యాలయ ప్రగతి నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో 2679 పీజీ, యుజీ పూర్తి చేసిన విద్యార్థులకు డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సుల 2025 మంది విద్యార్థులకు పట్టాలను ప్రకటించారు.

పీహెచ్‌డీ, స్వర్ణ పతకం పట్టా పొందిన వారిలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, నోముల రాజు, నాగజూను సూరేపల్లి, విజయ్‌కుమార్, తాటికాయల భోజన్న, మామిడి హరికృష్ణ ఉన్నారు. అదే విధంగా పీహెచ్‌డీ పట్టా పొందిన వారిలో గజ్జి మాధవీ లత, మార్గం లక్ష్మీనారాయణ ఉన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేశ్, రాఘవరాజ్‌భట్ట, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, నిర్మలా ప్రభాకర్‌తోపాటు వివిధ ప్రాంగణాల పీఠాధిపతులు, విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య సి. మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మహబూబాబాద్, జులై 21 (నేటినిజం ప్రతినిధి): మండల కేంద్రం నుండి పెద్ద వంగర పోయే మార్గంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘట పెద్దవంగర మండలం బావోజి తండా గ్రామం కిస్టు తండకు చెందిన జాటోత్ కిషన్ పెద్ద వంగర గ్రామం నుండి చిన్న వంగరకు వెళు తున్న మార్గం మధ్యలో మండల కేంద్రంలోని ఓ ఇంటి నుండి ద్విచక్ర వాహనం మీద నుండి బయటికి వస్తున్న కొలుగూరి అశోక్ అనే వ్యక్తి వాహనమును వెనక నుండి కిషన్ ఢీకొనగా అశోక్ కి స్వల్ప గాయాలు కాగా కిషన్ కు బలమైన గాయాలుకగా చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని పెద్ద వంగర ఎస్సై రియాజ్ పాషా తెలిపారు .అనంతరం అతని కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

సీయోను చర్చ్‌ను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, జులై 21: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరం 28వ డివిజన్ ప్రకాష్ నగర్ నందు నూతనంగా నిర్మించిన సీయోను శిఖరాగ్ర ప్రార్థన సహవాసము చర్చ్ ను ప్రారంభించిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రపంచ దేశాలకు చెందిన దేవుడు యేసు ప్రభువు అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేవుని సందేశం మనకు ఎల్లప్పుడూ మంచిని బోధించడానికే క్రీస్తు వాక్యం ఉందని, మనిషి సన్మార్గంలో నడిచే విధంగా బైబిల్ బోదిస్తుందన్నరు.ఇక్కడ చర్చ్ నిర్మించడం మనందరికీ ఆశీర్వాదకరమని అన్నారు.అన్ని మతాలను గౌరవించి ఎవరి దేవుడిని వారు స్వేచ్ఛగా, భక్తి శ్రద్ధలతో ఆరాధించే వాతావరణం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మనకు కల్పించారని అన్నారు.కార్యక్రమంలో పాస్టర్ జాన్ బాబు, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా, సుడా చైర్మన్ విజయ్, కార్పొరేటర్ గజ్జల లక్ష్మీ, నాయకులు దడాల రఘు, కొప్పెర నర్సింహారావు తదితరులు ఉన్నారు.

ఆగస్టు 8 నుంచి తిరుమల శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు

తిరుమల, జులై 21: శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో వచ్చే నెల 8 నుంచి పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. ఈ పవిత్రోత్సవాలు మూడు రోజుల పాటు కొనసాగుతాయి. ఆగస్టు 7న అంకురార్పణంతో ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో యాత్రికుల వల్ల గానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక జరిగే కొన్ని దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రాకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాలు తిరుమలలో 15-16 శతాబ్దాల వరకు జరిగినట్టు ఆధారాలున్నాయి. 1962 నుంచి దేవస్థానం ఈ ఉత్సవాలను పునరుద్ధరించింది.

ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు ఆలయంలోని సంపంగి ప్రాకారంలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ఆభరణాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామి ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. ఆగస్టు 8న పవిత్రాల ప్రతిష్ట, ఆగస్టు 9న పవిత్ర సమర్పణ, ఆగస్టు 10న పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయి.

పవిత్రోత్సవాల్లో ఆర్జితసేవలు రద్దు

పవిత్రోత్సవాల్లో ఆగస్టు 7న అంకురార్పణ కారణంగా సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. అదేవిధంగా, ఆగస్టు 9న అష్టాదశ పాదపద్మారాధనతోపాటు ఆగస్టు 8 నుంచి మూడు రోజుల పాటు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను రద్దు చేశారు.

29 న శ్రీ ప్రతివాది భయంకరన్ అన్నన్ సాత్తుమొర

తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో ఈ నెల 29 న శ్రీ ప్రతివాది భయంకరన్ అన్నన్ సాత్తుమొర నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం తిరుమల నుంచి శ్రీవారి అప్పావడి ప్రసాదాన్ని తిరుపతిలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చి సాత్తు మొర నిర్వహిస్తారు. శ్రీ ప్రతివాది భయంకర అన్నన్ సంస్కృత పండితులు. తిరుమల శ్రీవారిని మేల్కొలిపే సుప్రభాతంతోపాటు స్తోత్రం, ప్రపత్తి, మంగళాశాసనమును అద్భుతంగా రచించారు. శ్రీ భాష్యం, శ్రీ భాగవతం వంటి మహా గ్రంథాలకు వ్యాఖ్యానం రచించారు. వీరి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆరోజున సాత్తుమొర నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.

నీతి ఆయోగ్ 'భారత ఆవిష్కరణల సూచీ-2021':

న్యూఢిల్లీ, జులై 21: నీతి ఆయోగ్ విడుదల చేసిన మూడో 'భారత ఆవిష్కరణల సూచీ'లోని 'ప్రధాన రాష్ట్రాల' కేటగిరీలో కర్ణాటక ప్రథమ స్థానంలో నిలవగా, తెలంగాణ రెండోస్థానం దక్కించుకుంది. అలాగే మణిపూర్, చండీగఢ్ రాష్ట్రాలు సంబంధిత విభాగాల్లో అగ్రస్థానంలో నిలిచాయి. ఈ సూచీని ఇవాళ నీతి ఆయోగ్ వైస్-చైర్మన్ సుమన్ బెరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయోగ్ సభ్యులు డాక్టర్ వి.కె.సారస్వత్, సీఈవో పరమేశ్వరన్ అయ్యర్, సీనియర్ సలహాదారు నీరజ్ సిన్హా 'ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాంపిటీటివ్‌నెస్' చైర్మన్ డాక్టర్ అమిత్ కపూర్ తదితరులు పాల్గొన్నారు. కాగా, 'ప్రధాన నగరాల' విభాగంలో కర్ణాటక రెండోసారి అగ్రస్థానం సాధించడం విశేషం. అలాగే 'ఈశాన్య-పర్వత రాష్ట్రాల' విభాగంలో మణిపూర్, కేంద్రపాలిత/నగర రాష్ట్రాల' విభాగంలో చండీగఢ్ అత్యుత్తమ పనితీరు కనబరిచాయి.

ఈ సందర్భంగా డాక్టర్ సారస్వత్ మాట్లాడుతూ- "సుస్థిర, సమ్మిళిత ప్రగతికి ఆవిష్కరణలు ఎంతో కీలకం. నేడు మనకు ఎదురయ్యే అతిపెద్ద సవాళ్లకు పరిష్కారం అన్వేషణలో తోడ్పడేది అవే; ఈ మేరకు కోట్లాది ప్రజలను పేదరికం నుంచి బయటపడేస్తాయి. జీవనోపాధి అవకాశాలను సృష్టిస్తాయి. అంతిమంగా స్వయం సమృద్ధ భారతానికి బాటలు పరుస్తాయి" అన్నారు. అనంతరం సీఈవో అయ్యర్ ప్రసంగిస్తూ- "భారత ఆవిష్కరణల సూచీ ద్వారా దేశంలో ఆవిష్కరణల స్థాయిని పర్యవేక్షించడంలో నీతి ఆయోగ్ నిరంతర నిబద్ధత చూపుతున్నదని నేను మరోసారి నొక్కిచెబుతున్నాను. ఇందులో భాగంగా రాష్ట్రాలు, ఇతర భాగస్వాములతో సంయుక్తంగా దేశమంతటా ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచేందుకు మేం కృషి చేస్తాం" అని చెప్పారు.

ఆవిష్కరణల సూచీ అంటే ఏమిటి?

దేశంలో ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థ ప్రగతిని అంచనా వేసేందుకు నీతి ఆయోగ్, 'ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాంపిటీటివ్‌నెస్' సంస్థలు రూపొందించిన ఓ సమగ్ర ఉపకరణమే 'భారత ఆవిష్కరణల సూచీ.' రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ ఉపకరణం మూల్యాంకనం చేసి, వాటికి ర్యాంకులు ఇస్తుంది. అదే సమయంలో ఆయా ప్రభుత్వాల మధ్య ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహిస్తుంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ఆవిష్కరణల సూచీ చట్రం ప్రాతిపదికగా రూపొందిన ప్రస్తుత మూడో వార్షిక సూచీ దేశంలో ఆవిష్కరణలపై విశ్లేషణ పరిధిని ప్రముఖంగా చూపుతుంది. మునుపటి సూచీ (భారత ఆవిష్కరణల సూచీ-2020)లో సూచికల సంఖ్య 36 కాగా, ఈసారి (భారత ఆవిష్కరణల సూచీ-2021)లో సూచీలు 66కు పెరిగాయి. ఈ సూచికలు ప్రస్తుతం 16 ఉప-స్తంభాలకు విస్తరించబడగా ఇవి తిరిగి ఏడు కీలక స్తంభాలను ఏర్పరుస్తాయి.

భారత ఆవిష్కరణల సూచీ-2021 ర్యాంకుల వివరాలు

భారత ఆవిష్కరణల సూచీ-2021 రూపురేఖలు గత సంవత్సరం తరహాలోనే ఉన్నాయి. ఆ మేరకు నిరుటి నివేదికలాగానే ఐదు 'సశక్తీకరణ' స్తంభాలు ఉత్పాదకాలను అంచనా వేస్తాయి. మిగిలిన రెండు 'పనితీరు' స్తంభాలు ఫలితాలను మూల్యాంకనం చేస్తాయి. సశక్తీకరణ స్తంభంలోని అన్ని సూచీలూ రాష్ట్రం/కేంద్రం పరిధిలో ఆవిష్కరణల ప్రోత్సాహానికి అవసరమైన కీలకాంశాలను పర్యవేక్షిస్తాయి. ఇక పనితీరు స్తంభాల్లోని సూచీలు జ్ఞాన సృష్టి, పోటీతత్వంలో దేశం ఉత్పాదకతను తేటతెల్లం చేస్తాయి. దేశ స్వావలంబన, ప్రతిరోధకతను ప్రోత్సహించడంలో ఆవిష్కరణల పాత్ర ఎంతో కీలకం. ఈ మేరకు అన్ని భారత రాష్ట్రాల్లో ఆవిష్కరణల వికేంద్రీకరణను సూచీలోని అంశాలు సూచిస్తాయని నీతి ఆయోగ్ సీనియర్ సలహాదారు నీరజ్ సిన్హా చెప్పారు.

ఈ 'ఇండెక్స్' కొన్ని అంతర్జాతీయ సమాంతర అంశాలనూ ఎత్తిచూపుతుంది. ఇది భారతదేశం అనుసరించే పద్ధతులను, ఇతర సమకాలీన దేశాలతో మనం సమానంగా ఉండటా'న్ని ఇది సూచిస్తుందని 'కాంపిటీటివ్‌నెస్ చైర్మన్' డాక్టర్ అమిత్ కపూర్ అన్నారు. ఇక భారత ఆవిష్కరణల సూచీ-2021 అనేది దేశాన్ని ఆవిష్కరణాధారిత ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడంలో భారత ప్రభుత్వ నిరంతర కృషికి భారత ఆవిష్కరణల సూచీ-2021 ఒక నిదర్శనం.సంస్కరణ-వృద్ధి' యంత్రాంగాన్ని నడిపించే దిశగా అంతర్జాతీయ సూచీల ద్వారా ఎంపిక చేసిన కొన్ని ప్రపంచ సూచీలను పర్యవేక్షించడంలో ప్రభుత్వ కృషికి నోడల్ సంస్థ హోదాలో నీతి ఆయోగ్ రూపొందించే భారత ఆవిష్కరణల సూచీ దోహదం చేస్తుంది.

వరద బాధితులకు అండగా కోలేటి.. నిత్యావసరాల కిట్లతో చేయూత

కరీంనగర్, జులై 21: (నేటినిజం ప్రతినిధి): రామగుండంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇబ్బందుల్లో ఉన్న వరద బాధితులకు కోలేటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అండగా నిలిచారు. గురువారం రామగుండం పరిసర ప్రాంతాల్లో వరద బాధిత ప్రాంతాలను స్వయంగా పరిశీలించిన కోలేటి దామోదర్ బాధితుల కష్టాలను చూసి చలించిపోయారు. బాధితులకు వెంటనే తనవంతుగా సహాయం చేయాలని సంకల్పించిన ఆయన వెయ్యి రూపాయలు పైచిలుకు ఖరీదు చేసే నిత్యావసరాల వస్తువుల కిట్లను 4వేలు తయారు చేయించి అందించారు. ఒక్కో కిట్‌లో 10 కిలోల బియ్యం, అరకిలో కందిపప్పు, చక్కర, బెల్లం, చింతపండు, నూనె, ప్లేట్, గ్లాస్ వంటి 18 నిత్యావసరాల వస్తువులను కోలేటి ఫౌండేషన్ ద్వారా అందించే ఏర్పాట్లు చేశారు. కిట్లను దామోదర్ స్వయంగా అంతర్గాం, పాత రామగుండం, పాములపేట ప్రాంతాలలో 500 మందికి నిత్యావసరాల కిట్లను పంపిణీ చేశారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ వరదల్లో చిక్కుకున్న వారెవరూ ఆహారం, నిత్యావసరాలు అందక బాధపడకూడదని, అవకాశమున్నవారంతా బాధితులను ఆదుకోవాలని ఇచ్చిన పిలుపు మేరకు తనవంతు సహాయం చేస్తున్నట్లు దామోదర్ తెలిపారు. రామగుండం, పరిసర ప్రాంతాల్లోనూ వరదల్లో చిక్కుకున్న పేదవారికి చేత నైన సహాయం చేయడం తన కర్తవ్యంగా భావిస్తున్నట్లు వివరించారు. సామాజిక సేవ చేయడం తనకెంతో ఆనందాన్నిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బద్రిరాజు, డా. లక్ష్మీరాజ్యం, అన్వేష్, భరత్, రమేష్, సాయి, రాజయ్య, కే.పి. రాజు, టీ-ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణకు పాటుపడాలి..అనంతుల శ్రీనివాస్ నేషనల్ హ్యూమన్ రైట్స్

జాతీయ చైర్మన్-మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక...

మహబూబాబాద్, జులై 21 (నేటినిజం ప్రతినిధి): మానవ హక్కుల పరిరక్షణ కోసం పాటుపడుతూ... ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేయాలని నేషనల్ వుమెన్ రైట్స్, ఉమెన్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఫౌండర్ జాతీయ అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ ఉమెన్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిల్ మహబూబాబాద్ జిల్లా కమిటీని రెండు రాష్ట్రాల ఇన్చార్జి ఎండి మొహీనుద్దీన్, రాష్ట్ర కార్యదర్శి కే సంపత్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వి త్రివిక్రమ్ ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అనంతుల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా అనంతల శ్రీనివాస్ మాట్లాడుతూ తొర్రూరు డివిజన్ కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న జిల్లా ప్రెసిడెంట్ గా తూర్పాటి బిక్షం, వైస్ ప్రెసిడెంట్ లు టీ జంపా, జి మోహన్, కార్యదర్శులుగా టీ వెంకన్న, ఎం శ్రీను, సంయుక్త కార్యదర్శిగా కొండపల్లి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బీ సైదులు, జిల్లా కమిటీ సభ్యులుగా వెంకన్న, కామరాజు, బాబురావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అనంతుల శ్రీనివాస్ తెలిపారు. నూతనంగా ఎన్నుకున్న కమిటీ జిల్లాలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని... ఆ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కమిటీ అహర్నిశలు కృషి చేయాలని జిల్లా కమిటీకి సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తూర్పాటి బిక్షం మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవీ బాధ్యతలు అప్పజెప్పినందుకు మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా మానవ హక్కుల పరిరక్షణకు ప్రజా సమస్యలపై రాత్రనకా పగలనకా అహర్నిశలు శ్రమిస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నా నియామకానికి సహకరించిన రెండు రాష్ట్రాల ఇన్చార్జి, రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు సాయి ప్రకాష్, కిన్నెర దుర్గయ్య, భూతం వెంకట స్వామి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వాలి..

-ప్రైవేట్ హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ తొర్రూరు డివిజన్ కన్వీనర్ కొమ్మనబోయిన యాకయ్య..

-సిరి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సురేష్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి..



మహబూబాబాద్, జులై 21 (నేటినిజం ప్రతినిధి): ప్రైవేటు ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కాంపౌండర్లు సిస్టర్లు ల్యాబ్ టెక్నీషియన్లు ఆయాలు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని... కనీస వేతన చట్టం ప్రకారం ఒకరికి 18 వేల 5 వందల రూపాయల వేతనం చెల్లించాలని ప్రైవేట్ వర్కర్స్ యూనియన్ తొర్రూరు డివిజన్ కన్వీనర్ కొమ్మనబోయిన యాకయ్య డిమాండ్ చేశారు. గురువారం ప్రైవేట్ హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని సిరి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సురేష్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కాంపౌండర్లు సిస్టర్లు ల్యాబ్ టెక్నీషియన్లు ఆయాలు చాలీచాలని వేతనాలతో పూట గడవని పరిస్థితిల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చెప్పు ప్రకారం ఎనిమిది గంటల డ్యూటీ చేయించాల్సిన ప్రైవేట్ ఆస్పత్రి 12 గంటల అధిక పనులు చేయించుకుంటూ కనీస వేతన చట్ట ప్రకారం వేతనాలు చెల్లించకుండా హాస్పటల్లో పనిచేస్తున్న సిబ్బంది ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అన్నారు.

ఎనిమిది గంటలు మాత్రమే పనులు చేయించుకోవాలని కనీస వేతన చట్ట ప్రకారం ఒకరికి 18,500 చెల్లించాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేస్తుంటే తొర్రూరు లోని ప్రైవేటు ఆసుపత్రుల యజమాన్యం ఆ నిబంధనలను తుంగలో తొక్కుతున్నాయని అన్నారు. ఇకనైనా చట్ట ప్రకారం 8 గంటల డ్యూటీలు చేయిస్తూ.. కనీస వేతన చట్ట ప్రకారం వేతనాలు చెల్లించాలని... హాస్పటల్లో పనిచేస్తున్న సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సేవలు అందించాలని.. ఆస్పత్రిలో ల్యాబ్లో మెడికల్ షాపుల్లో పనిచేస్తున్న మహిళ సిబ్బందికి అనుకూలమైన సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ తొర్రూరు మండల కన్వీనర్ జిలకర రవి, కో కన్వీనర్లు సందీప్, సురేష్, సిరి హాస్పిటల్ వర్కర్స్ విజయ్, రచ్చ రాము, శివ, రవి, అజయ్, వెంకటేష్, రాజశేఖర్, రాజు, లావణ్య, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

'పాలడుగుల నాగయ్య సమగ్ర సాహిత్యం' గ్రంథావిష్కరణ

హైదరాబాద్, జులై 21: కుల మత ఆధిపత్యాలు కొనసాగినంత కాలం ఈ దేశం అభివృద్ధి చెందదని, ఈ గొడవలే దేశాభివృద్ధికి గొడ్డలి పెట్టు వంటివి అని సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ అన్నారు. సాహిత్య అకాడమీ కార్యాలయంలో 'పాలడుగుల నాగయ్య సమగ్ర సాహిత్యం' అన్న పుస్తకాన్ని మంగళవారం ఆవిష్కరించిన అనంతరం, ఆయన మాట్లాడుతూ నేడు కుల మతాల ఆధిపత్యాలే భారతీయ సమాజాన్ని కుంగదీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భాగ్యరెడ్డి దగ్గరి నుంచి పాలడుగు నాగయ్య వరకు కుల మత ఆధిపత్యాలపై తిరుగబడినవారేనన్నారు. కులమత ఆధిపత్యాలకు తెలంగాణ సమాజం ఏనాడు ఒప్పుకోలేదని, తెలంగాణ అంటేనే మత సామరస్యానికి ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, రచయిత్రి గోగు శ్యామల , సంగిశెట్టి శ్రీనివాస్, కోట్ల వెంకటేశ్వరరెడ్డి, అశోక్ కుమార్, తెలుగు భాషా సమితి అధ్యక్షుడు బడే సాబ్, కార్యదర్శి జయప్రకాష్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మన విస్మృత కవులపై పరిశోధన అభినందనీయం

తెలంగాణ విస్మృతికి గురైన కవులు ఎందరెందరో ఉన్నారని, అలాంటి వారిని వెలికి తీసి వారిపై సమగ్ర అధ్యయనం చేయడం అభినందించతగిన విషయమని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ అన్నారు. 'తెలంగాణ విస్మృత కవులు- సమగ్ర అధ్యయనం' అన్న అంశంపై పెబ్బేటి మల్లికార్జున్ చేసిన పరిశోధన గ్రంథాన్ని మంగళవారం సాహిత్య అకాడమీ కార్యాలయంలో చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ అందజేశారు. మల్లికార్జున్ శ్రమించి చేసిన ఈ పరిశోధన ఈ తరం వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ రచయిత పెబ్బేటి మల్లికార్జున్, తెలుగు భాషా చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బడే సాబ్, కార్యదర్శి జయప్రకాష్‌లు పాల్గొన్నారు.

రాజ్యసభ నుంచి టిఆర్ఎస్ వాకౌట్..!!

రాజన్న సిరిసిల్ల, జులై 21 (నేటినిజం ప్రతినిధి): ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కేంద్రం అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా పార్లమెంటు ఉభయ సభల్లో టిఆర్ఎస్ పార్టీ ఆందోళన ఉధృతం చేసింది. కేంద్రం పై పోరాటంలో కలిసివచ్చే విపక్షాలను కలుపుకుని పోతూ టిఆర్ఎస్ పార్టీ తన నిరసనకార్యక్రమాలను పార్లమెంటు వేదికగా ఉధృతం చేస్తున్నది. నిత్యావసరాల పై కూడా అధికమొత్తంలో జిఎస్టీ విధింపు., విపరీతమైన ధరల పెరుగుదల., అనే అంశాల రాజ్యసభలో చర్చించాలని టిఆర్ఎస్ పార్టీ ఎంపీలు కేంద్రం పై గట్టిపట్టుపడుతున్నారు. అయినా కేంద్రం తన మొండి వైఖరిని తనదైన శైలిలో కొనసాగిస్తున్నది.

గురువారం పొద్దున లోక్ సభనుంచి వాకౌట్ చేసిన టిఆర్ఎస్ పార్టీ., కేంద్రం మొండి వైఖరికి నిరసనగా రాజ్యసభలోనూ గళం విప్పింది. ధరల పెంపు., జిఎస్టీ అంశాలపై రాజ్యసభలో చర్చకు టిఆర్ఎస్ పక్షనేత కె.కేశవరావు పట్టుబట్టారు. తాము లేవనెత్తిన అంశాలను చర్చించాల్సిందిగా చైర్మన్ ను విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయింది. దాంతో తమ నిరసనను వ్యక్తం చేస్తూ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్, వద్దిరాజు రవిచంద్ర, బడుగుల లింగయ్య, కె ఆర్ సురేశ్ రెడ్డి, బండి పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు లు పోడియం వైపు దూసుకెల్లారు. ఈ క్రమంలో పలు విపక్షపార్టీలు కూడా టిఆర్ఎస్ ఎంపీలతో కలిసి ఆందోళనలో పాల్గొన్నాయి. చర్చకు అనుమతించకుడా, విపక్ష సభ్యుల ఆందోళనను పట్టించుకోకుండా, సభాధ్యక్షుడు సభను వాయిదా వేసారు. తిరిగి రాజ్యసభ ప్రారంభమైన తర్వాత కూడా టిఆర్ఎస్ ఎంపీలు చర్చకు పట్టుబట్టారు. మరోసారి వాయిదా పడింది. అట్లా రెండు సార్లు వాయిదా అనంతరం కూడా తమ డిమాండ్లను చర్చించడానికి చైర్మన్ నిరాకరించడంతో టిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ నుంచి వాకౌట్ చేసింది. ఈ సందర్భంగా పలు విపక్షపార్టీల ఎంపీలుకూడా టిఆర్ఎస్ తో కలిసి వాకౌట్ చేసారు.

ప్రాంతీయ ఆత్మీయ కళాకారులకు సత్కార సన్మానం

రాజన్న సిరిసిల్ల, జులై 21 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరి మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రం వేములవాడ నందు ప్రాంతీయ ఆత్మీయసత్కారకార్యక్రమమును నిర్వహించడం జరిగినది. ఈ నెల 17న జరిగిన తెలుగు వెలుగు సాహితీ స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ మహానంది పురస్కారాల ప్రధానోత్సవంకార్యక్రమమునకు కొందరు హాజరు కాలేనందున మళ్లీ ఈ కార్యక్రమమును నిర్వహించే మారం ప్రవీణ్ కుమార్ స్వాగతం పలికారు.

ప్రాంతీయ ఆత్మీయ సత్కార గ్రహీతలు:

4వార్డు కౌన్సిలర్ మారం కుమార్ , టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్య

పెద్దాస్పత్రిలో కరెంటు కష్టాలు.. ఇబ్బంది పడుతున్న బాలింతలు, నవజాత శిశువులు..

వరంగల్, జులై 21: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం (వంద పడకల ఆసుపత్రి)లో గురువారం తెల్లవారుజాము నుండి విద్యుత్ లేక బాలింతలు, నవజాత శిశువులు,డెలివరికి వచ్చిన గర్భిణులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యుత్ లేకపోవడంతో ఆస్పత్రిలో నీటి ఇబ్బందులు తలెత్తాయి. దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని బాలింతలు, డెలివరికి వచ్చిన గర్భిణులు, వారి బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత ఆస్పత్రి సూపరింటెండెంట్ కి విన్నవించిన ఇప్పటికీ ఎలాంటి ఫలితం లేదంటున్నారు.

ఉదయం ఇప్పటివరకు విద్యుత్ రాలేదని కనీసం ఇప్పటి వరకు మా బాధలు పట్టించుకున్న నాధుడే కరువయ్యారు అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనరేటర్ ఉన్న కనెక్షన్ లేక అలంకారప్రాయంగా నిలిచిందని దాని నుండి విద్యుత్ సరఫరా చేయడం లేదు. రాత్రి కూడా ఇదే పరిస్థితి కొనసాగితే చీకటిలో ఎలా ఉండాలని, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారు కోరుతున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, జులై 21: వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. వచ్చే నెల రోజులు ఎంతో కీలకమని చెప్పారు. ముఖ్యంగా వరద ప్రభావిత ప్రాంతాలు, ట్రైబల్ ఏరియాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ నుంచి గురువారం ఆయన అన్ని జిల్లాల వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. సీజనల్ వ్యాధులు, బూస్టర్ డోస్, సీసెక్షన్లు, ఎన్‌సీడీ స్క్రీనింగ్, తదితర అంశాలపై సమీక్షించారు.

డెంగీ కేసులు నమోదవుతున్న జిల్లాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి హరీశ్‌రావు సూచించారు. లక్షణాలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి, వెంటనే చికిత్స అందించాలని ఆదేశించారు. ఒకవైపు అవగాహన పెంచడం, మరో వైపు సత్వర చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ప్రైవేటు దవాఖానలకు వెళ్లి జేబులు ఖాళీ చేసుకోకుండా, ప్రభుత్వ దవాఖానల్లో ఉన్న వైద్య సేవలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. చికిత్స, రోగ నిర్ధారణ పరీక్షల సేవల గురించి అవగాహన కల్పించాలన్నారు.

పారిశుద్ధ్యంపై అవగాహన పెంచాలి.. మున్సిపల్, పంచాయతీ శాఖలు, స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో పారిశుద్ధ్యం పట్ల అవగాహన పెంచాలని మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. నీటి నిల్వ లేకుండా చూడడం, ఫాగింగ్, డ్రై డే డ్రై డే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. తద్వారా దోమలు, ఈగల నియంత్రణ జరిగేలా చూడాలని సూచించారు. వర్షాలు, వరదల సమయంలో జిల్లా వైద్యాధికారులు సమన్వయంతో పని చేశారని, స్టాఫ్ నర్సులు, ఆశా కార్యకర్తలు, ఇతర సిబ్బంది అందరూ మంచి సేవలు అందించారని అభినందించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఇంకా బాగా పని చేసి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రతి పీహెచ్‌సీలో కుక్క, పాముకాటు మందులు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. సబ్ సెంటర్ల వారీగా జరుగుతున్న ఎన్‌సీడీ స్క్రీనింగ్ త్వరగా వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలను మంత్రి అభినందించారు.

పలు రాష్ట్రాల్లో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో బూస్టర్ డోస్ పంపిణీ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. బూస్టర్ డోస్ చాలా ముఖ్యమని, అర్హులందరికీ వేసేలా రాష్ట్ర వ్యాప్తంగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. జన సాంద్రత ఎక్కువగా ఉన్న హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, తదితర జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో వాక్సినేషన్ వేగంగా నిర్వహించాలని, ప్రజల్లో చైతన్యం కలిగించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వారానికి రెండు, మూడు రోజులు జిల్లాల్లో పర్యటిస్తూ, పురోగతిపై సమీక్షలు నిర్వహించాలని, వచ్చే పది రోజుల్లో వాక్సినేషన్ వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని డీహెచ్ శ్రీనివాస్‌రావును మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో 2,77,67,000 మందిని అర్హులుగా గుర్తించగా, ఇప్పటి వరకు 12,87,411 మందికి బూస్టర్ వేసినట్లు వివరించారు.

రాష్ట్రంలో బూస్టర్ డోస్ పంపిణీకి ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసిందని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. 20 లక్షల పైగా డోసులు నిల్వ ఉన్నాయని చెప్పారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బూస్టర్ డోస్ అందుబాటులో ఉందని, అన్ని జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, ఇంజినీరింగ్ కాలేజీలు, యూనివర్సిటీల్లోనూ ప్రత్యేకంగా వాక్సినేషన్ డ్రైవ్ నిర్వహించాలని డీఎంహెచ్‌వోలను ఆదేశించారు. 040-24651119 నంబర్లో సంప్రదిస్తే.. 100 మంది కంటే ఎక్కువ మంది లబ్దిదారులు ఉన్న చోట వాక్సినేషన్ కేంద్రం ఏర్పాటు చేస్తారని, ఈ విషయంపై ప్రచారం కల్పించాలన్నారు. ఆర్టీపీసీఆర్ పరీక్షల సంఖ్యను పెంచాలన్నారు.

ప్రతి గర్భిణికి నాలుగు ఏఎన్‌సీ చెకప్స్ పక్కాగా జరిగేలా చూడాలని మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. ఈ విషయంలో మంచి పని తీరు నమోదు చేసిన జోగులాంబ గద్వాల, అదిలాబాద్, జనగాం, కుమ్రం భీం, సంగారెడ్డి జిల్లాలను అభినందించారు. సూర్యాపేట, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం ,ములుగు, వికారాబాద్ జిల్లాల్లో పనితీరు తక్షణం మెరుగుపడాలన్నారు. సీ సెక్షన్ల విషయంలో అందరం కలిసి కృషి చేస్తున్న నేపథ్యంలో గణనీయమైన మార్పు వచ్చిందన్నారు. అనవసర సీ సెక్షన్లు తగ్గించడంపై దృష్టి సారించాలన్నారు. ఈ విషయంలో మంచి పని తీరు కనబరుస్తున్న నారాయణ్‌పేట్, కుమ్రం భీం ఆసిఫాబాద్, జోగులాంబ గద్వాల, వికారాబాద్, మేడ్చల్ జిల్లాలను అభినందించారు. కరీంనగర్, నిజామాబాద్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో సీ సెక్షన్లు బాగా తగ్గించి, సాధారణ ప్రసవాలు పెరిగేలా చూడాలన్నారు. సబ్ సెంటర్‌వారీగా జిల్లా వైద్యాధికారులు సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. పీహెచ్‌సీల్లో డెలివరీలు పెరగాలని, 24 గంటల పీహెచ్‌సీల్లో అన్ని వేళలా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఈ విషయంలో డీఎంహెచ్‌వోలు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఎనీమియా తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

తెలంగాణ డయాగ్నొస్టిక్స్ దేశానికే రోల్‌మోడల్

సీఎం కేసీఆర్ ఆలోచనతో ప్రారంభించిన తెలంగాణ డయాగ్నొస్టిక్స్ దేశానికి రోల్ మోడల్‌గా నిలిచాయనీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ సేవలు ప్రజలకు అందేలా చూడాలన్నారు. 24 గంటల్లో పరీక్ష ఫలితాలు వచ్చేలా చేసి, మరుసటి రోజు పేషెంట్ ఆ ఫలితాలు వైద్యులకు చూపించే విధంగా ఉండాలన్నారు. దవాఖానల ప్రదేశంలో ఉండే టీ డయాగ్నొస్టిక్ బాధ్యత ఆయా దవాఖానల సూపరింటెండెంట్ తీసుకోవాలని ఆదేశించారు. మూడు షిఫ్టుల్లో 24 గంటల పాటు సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సేవల్లో మంచి పనితీరు కనబర్చిన మెదక్ జిల్లాను అభినందించారు. మరమ్మతులు, కొత్త బిల్డింగ్ అవసరం ఉన్న పీహెచ్‌సీల వివరాలను టీఎస్ఎంఎస్ఐడీసీ ఈఈ, డీహెంహెచ్‌వో మరోసారి సమీక్షించి తుదిప్రతిపాదనలు శుక్రవారంలోగా పంపించాలన్నారు.

ఈ సమీక్షలో హెల్త్ సెక్రెటరీ రిజ్వీ, కుటుంబ సంక్షేమ విభాగం కమిషనర్ శ్వేత మహంతి, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ జీ శ్రీనివాసరావు, డీఎంఈ రమేశ్‌రెడ్డి, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్, టీఎస్ఎంఎస్ఐడీసీ ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఈ విజయ్ కుమార్, వివిధ అరోగ్య కార్యక్రమాల ప్రోగ్రాం ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంపై విజన్ కలిగిన ఏకైక సీఎం కేసీఆర్ : మంత్రి పువ్వాడ

ఖమ్మం, జులై 21: (నేటినిజం ప్రతినిధి): సమైక్య పాలనలో ఒక్క పంటకే సాగునీరు అందక పంటలు ఎండి పోయేవి. అలాంటి పరిస్థితి నుంచి స్వరాష్ట్రంలో రెండు పంటలకు పుష్కలంగా సాగునీటిని అందించే విధంగా వ్యవసాయ రంగంపై విజన్ కలిగిన ఏకైక సీఎం కేసీఆర్ అని రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు.గురువారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు జలాశయం నుంచి స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డితో కలిసి ఆయకట్టు రైతులకు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత సకాలంలో వర్షాలు పడి పంటలు పడుతున్నాయని అన్నారు.

నాటి పాలకుల హయాంలో సాగర్‌కు నీరు రావాలంటే ఎగువన అన్ని ప్రాజక్టులు నిండి ఆంధ్రాకు నీరు వదిలిన తరువాత తెలంగాణాకు నీరు విడదల చేసేవారన్నారు. ఖమ్మం జిల్లాలో 2.5 లక్షల ఎకరాలకు సాగర్ జలాలు అందిస్తామని, రైతులు నీటిని వృథా చేయకుండా పంటలకు వినియోగించుకోవాలన్నారు.

రాష్ట్రపతి ఎన్నికల్లో ద్రౌపది ముర్ము గెలుపు పట్ల హర్షం చేస్తూ బీజేపీ విజయోత్సవ ర్యాలీ..మిఠాయిల పంపిణీ..

మహబూబాబాద్, జులై 21 (నేటినిజం ప్రతినిధి): రాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన ఎన్డీఏ అభ్యర్థి ద్రౌపది ముర్ము అఖండ విజయం సాధించి భారత 15వ నూతన రాష్ట్రపతి గా ఎన్నికవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈరోజు తొర్రూర్ లో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు చేయడం జరిగింది.గిరిజన మహిళలు తమ సాంప్రదాయ అలంకరణ తో స్థానిక గెస్ట్ హౌస్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, బీజేపీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి వరంగల్ జిల్లా శిక్షణ తరగతుల కన్వీనర్ పాకనాటి దామోదర్ రెడ్డి లు సంయుక్తంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి డెబ్బై ఏళ్ళు నిండినా ఒక గిరిజన మహిళ రాష్ట్రపతి ఎన్నికవడం ఇదే మొదటిసారి సారి అని తెలిపారు.బీజేపి పార్టీ గిరిజన మహిళ అయిన ద్రౌపది ముర్ము గారికి రాష్ట్రపతి గా అవకాశం కల్పించి గిరిజనుల పక్షపాతిగా మారింది అని తెలిపారు.బీజేపి పార్టి అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా గతంలో రామ్ నాథ్ కోవింద్ ను రాష్ట్ర పతి చేసి,నేడు ద్రౌపది ముర్ముకి రాష్ట్రపతి అవకాశం కల్పించి సామాజిక న్యాయం పాటిస్తూ అన్ని వర్గాల ప్రజల కోసం పాటుపడుతూ సభ్ కా సాత్ సభ్ కా వికాస్ నినాదం ఎత్తుకొని బీజేపీ పనిచేస్తుంది అని తెలిపారు.గిరిజన మహిళ అయిన ద్రౌపది ముర్ము కి రాష్ట్రపతి ఎన్నికల్లో కేసిఆర్ మద్దతివ్వకుండా గిరిజన ద్రోహిగా మారిపోయాడు అని తెలిపారు.రాష్ట్రపతి ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన ద్రౌపది ముర్ము దేశ భవిష్యత్తు పై మార్గదర్శనం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు పరుపాటి రాం మోహన్ రెడ్డి,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్,కస్తూరి పులేందర్,రాయపురం రాజకుమార్,పైండ్ల రాజేష్,గడల శేఖర్, మంగళపల్లి యాకయ్య, నడిగడ్డ ఉపేందర్, జలగం వెంకన్న,సర్కుటి ఛలపతి రాజ్,గట్ల భరత్, సూకల నవీన్,వినయ్ శర్మ,జలగం రవి,నడిగడ్డ సందీప్,మచ్చ ఉదయ్,శ్రీనాథ్,అంజీ,యాకన్న, ప్రవీణ్,గంధం రాజు, భిక్షం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ చేయాలంటూ నిరసన

రాజన్న సిరిసిల్ల, జులై 21 (నేటినిజం ప్రతినిధి): బిజెపి అధికారంలోకి వస్తే ఏబిసిడి వర్గీకరణ వంద రోజులు చేస్తానని మాట ఇచ్చి మోసం చేసిన బీజేపీ పార్టీ దేశ ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాదు వచ్చిన సందర్భంగా సంకల్ప సభలో 100 రోజులు వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా మాట ఎందుకు నిలబెట్టుకోలేదని నిరసన వ్యక్తం చేస్తే ఎమ్మార్పీఎస్ కార్యకర్తలపై దాడి చేశారు దాడి చేసినందుకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి ని, వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఎం ఆర్ పి ఎస్. ఎం ఎస్ పి అలాగే అన్ని రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో గురువారం వేములవాడ పట్టణం తెలంగాణ చౌక్ వద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇకనైనా వర్గీకరణ విషయంలో మాట్లాడకపోతే బిజెపి కార్యకర్తలను రానున్న రోజుల్లో గ్రామాలలోకి వస్తే అడ్డుకుంటాము హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ఇన్చార్జి ఆవునూరి ప్రభాకర్ జిల్లా కోఆర్డినేటర్ కానాపురం లక్ష్మణ్ కో కో ఆర్డినేటర్ గుండా థామస్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి సిపిఐ జిల్లా కార్యదర్శి కడారి రాములు రైతు కూలి సంఘం నాయకులు లింగన్న తాండ్ర తిరుపతి సామల్ల ప్రతాప్ వి హెచ్ పి ఎస్ నాయకులు తలారి సురేష్ కొమ్ము శంకర్ ఎన్ నరసయ్య నాగరాజ్ ఎన్ బాబు రాజ మల్లయ్య భూమయ్య హనుమయ్య కనకయ్య సత్యనారాయణ దేవయ్య, తదితరులు పాల్గొన్నారు

అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రారంభమైన ధ్రువ పత్రాల పరిశీలన...

రాజన్న సిరిసిల్ల, జులై 21 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ మండలం అగ్రహారం శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం రోజున పాలిసెట్ - 2022 (పాలిసెట్ -2022) కౌన్సిలింగ్ ప్రారంభమయింది. తొలి రోజు 234 మంది అభ్యర్థుల ధ్రువ పత్రాల పరిశీలన పూర్తయిందని, కౌన్సిలింగ్ 23 వ తేది శనివారం వరకు జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవల్సిందిగా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రాజగోపాల్ తెలిపారు. అభ్యర్థులు తమ అభిరుచికి అనుసరించి తమ ర్యాంకు ను బట్టి వీలైనన్ని ఎక్కువ ఐచ్ఛికాలు ఆప్షన్ ఇవ్వాల్సిందిగా తెలియ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాజ్ గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములోని పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు 2022-23 విద్యా సంవత్సరం నుండి మొదటిసారిగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకుఈడబ్ల్యూ ఎస్ కోటా అమలు కానున్నదని, అలాగే కరోనా కారణంగా తల్లితండ్రి లిద్దరినీ కోల్పోయిన పిల్లలకు పి.ఎం. (పి ఎమ్ కేర్) పథకం ద్వారా సూపర్ న్యూమర్ కోటా కింద సీట్లు కేటాయిస్తారని అన్నారు.పాలిటెక్నిక్ కౌన్సిలింగ్ లో ఉపన్యాసకులు రవి కుమార్, సాగర్, తారాక్రిష్ణ మనోహర్, కనకయ్య, శ్రీనివాస్ అభ్యర్థుల ధ్రువ పత్రాలు పరిశీలించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రాజగోపాల్ తెలిపారు.

విద్యార్థుల ఇండ్లను సందర్శించిన గురుకుల ఉపాధ్యాయులు

రాజన్న సిరిసిల్ల, జులై 21 (నేటినిజం ప్రతినిధి): భారీ వర్షాలు కురవడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు కళాశాలలకు సెలవులు ప్రకటించడంతో స్థానిక వేములవాడ పట్టణంలో ఉన్నటువంటి బోయినపల్లి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల కళాశాలలోని కొంతమంది విద్యార్థులు ఇంటికి వెళ్లిన వారిలో చాలామంది విద్యార్థులు కళాశాలకు తిరిగి రావడం జరిగింది . సోమవారం నుండి పాఠశాలు కళాశాలు తిరిగి ప్రారంభమైనప్పటికీ కొంతమంది నిరుపేద విద్యార్థులు నేటికీ కళాశాలకు తిరిగి రాకపోవడంతో పాఠశాల ప్రిన్సిపల్ లింగాల నరేంద్ర కుమార్ , తెలుగు ఉపాధ్యాయులు యేనుగుల సంతోష్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు బొజ్జ రాజు , విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని తల్లిదండ్రులకు , విద్యార్థులకు తగిన విధంగా కౌన్సిలింగ్ ఇచ్చి పాఠశాలకు తీసుకురావడం జరిగింది . కరోనా కారణంగా ఇప్పటికే విద్యార్థుల చదువులకు అనేక ఆటంకాలు కలిగాయని ఇక నుండైనా విద్యార్థులను క్రమం . తప్పకుండా పాఠశాలకు పంపించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ లింగాల నరేంద్ర కుమార్ తెలియజేస్తూ , నిరుపేద విద్యార్థుల ప్రస్తుత స్థితిగతులను తెలుసుకునేందుకు సహకరించిన వేములవాడ పట్టణ పదో వార్డు కౌన్సిలర్ సిరిగిరి రామచంద్రం కి యంగ్ మెన్ అంబేద్కరిస్ట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు దేవరాజు కి కృతజ్ఞతలు తెలియజేశారు .

ఆరోగ్యవంతమైన భారతావనిని నిర్మించడానికి ఐసీఎంఆర్-ఎన్ఐఎన్‌తో భాగస్వామ్యం చేసుకున్న ఐఎఫ్‌బీఏ

హైదరాబాద్, జులై 21: ఐసీఎంఆర్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఐసీఎంఆర్?ఎన్ఐఎన్) మరియు ఇండ్ ఫుడ్ అండ్ బేవరేజ్ అసోసియేషన్ (ఐఎఫ్‌బీఏ) ఏకతాటి పైకి రావడంతో పాటుగా ఆరోగ్యవంతమైన, పరిశుభ్రమైన, సురక్షిత ఆహారం తీసుకోవాల్సిన అవశ్యకత పట్ల భారతీయ వినియోగదారులకు అవగాహన కల్పించనున్నాయి.నేడు , వినియోగదారులకు విస్తృతస్థాయి సమాచారం సామాజిక మాధ్యమాలలో అందుబాటులో ఉంది. కానీ వాటి ఆధీకృత, వినియోగం పట్ల అనుమానాలున్నాయి. అధ్యయనాలు వెల్లడించే దాని ప్రకారం 71%కు పైగా వినియోగదారులు ఆ ఉత్పత్తి వెనుక దాగిన సైన్స్ కంటే సోషల్ మీడియా రిఫరెన్స్ ద్వారా కొనుగోలు చేస్తున్నారు. ఆహార అలవాట్లను మహమ్మారి సమూలంగా మార్చడంతో పాటుగా తాము తినే ఆహారం గురించి మరింతగా వారు తెలుసుకోవాలనుకుంటున్నారు. ఐసీఎంఆర్ ఎన్ఐఎన్ మరియు ఐఎఫ్‌బీఏలు ఉమ్మడిగా వెబినార్లు, ప్రాంతీయ వర్క్‌షాప్‌లు నిర్వహించడం ద్వారా మెరుగైన ఆరోగ్యం కోసం ఆహారం వెనుక దాగిన శాస్త్రీయతను అర్థం చేసుకోవడంలో సహాయపడనున్నాయి. ఐసీఎంఆర్-ఎన్ఐఎన్ డైరెక్టర్ డాక్టర్ హేమలత మాట్లాడుతూ "న్యూట్రిషన్ సైన్స్‌లో ప్రస్తుత ఆవిష్కరణలు, దేశ ప్రాధాన్యతలను అర్థం చేసుకోవడంతో పాటుగా శాస్త్రీయ సమాజంతో పరిశ్రమ ఇంటరాక్షన్స్ మెరుగుపరిచే దిశగా ఈ భాగస్వామ్యం ఓ సరైన ముందడుగు. ఐసీఎంఆర్-ఎన్ఐఎన్‌లు ఐఎఫ్‌బీఏతో చేతులు కలపడం ద్వారా శాస్త్రీయ, వాస్తవ సమాచారం భారతదేశ వ్యాప్తంగా అందించి, చక్కటి నాణ్యత, పరిశుభ్రత, సురక్షిత ఆహారం తో కూడిన వైవిధ్యమైన

ఆహారం తీసుకోవాల్సిన ఆవశ్యకత పట్ల అవగాహన కల్పిస్తుంది" అని అన్నారు.ఐఎఫ్‌బీఏ ఛైర్‌పర్సన్ దీపక్ జాలీ మాట్లాడుతూ "ఎన్ఐఎన్‌తో భాగస్వామ్యం చేసుకోవడం పట్ల సంతోషంగా ఉన్నాము. న్యూట్రిషన్, డైటెటిక్స్ పరంగా ప్రజా ఆరోగ్యం కాపాడటంలో విప్లవాత్మక పరిశోధనలను ఈ సంస్థ చేసింది. ప్రాంతాలను బట్టి ఇండియాలో వైవిధ్యమైన ఆహారం కావాల్సి ఉంటుంది. ఒకటే తరహా ఆహారం అందరికీ అనువుగా ఉండదు. అవగాహన, భారతీయ అధ్యయనాలు, పరిశోధనల పై తగిన విద్య ద్వారా మెరుగైన ఎంపికలను వారు చేసుకోవాల్సి ఉంది" అని అన్నారు.

upGrad దాదాపు 700 మిలియన్ రూపాయలకు పైగా స్కాలర్‌షిప్ గ్రాంట్‌లతో 200కు పైగా ఎన్‌రోల్‌మెంట్స్ నమోదు చేసిన అప్‌గ్రాడ్ మరియు గోల్డెన్ గేట్ యూనివర్శిటీ, శాన్‌ఫ్రాన్సిస్కో

హైదరాబాద్, జులై 21: కాలిఫోర్నియాలో అత్యంత పురాతనమైన ప్రైవేట్, లాభాపేక్షలేని యూనివర్శిటీలలో ఒకటైన తమ యూనివర్శిటీ భాగస్వామి గోల్డెన్ గేట్ యూనివర్శిటీ (జీజీయు) తో కలిసి నూతన ప్రోగ్రామ్ విడుదల చేసిన తరువాత ఆసియాలో ఉన్నత విద్యలో అగ్రగామి సంస్థలలో ఒకటైన అప్‌గ్రాడ్ తమ మొట్టమొదటి మైలురాయి అయిన 200కు పైగా విద్యార్థుల మైలురాయిని చేరుకోవడంతో పాటుగా 700 మిలియన్ రూపాయలకు పైగా స్కాలర్‌షిప్ గ్రాంట్‌ను తమ నూతన జీజీయు విద్యార్థులకు అందజేసింది.భారతీయ , అంతర్జాతీయ విద్యార్థులకు ఐదు ఆన్‌లైన్ ప్రోగ్రామ్‌లను అందుబాటులో ఉంచిన అప్‌గ్రాడ్, ఈ స్కాలర్‌షిప్‌లను జీజీయు వరల్డ్‌వైడ్ విద్యార్థులకు 83%కు పైగా ట్యూషన్ ఫీజులను కవర్ చేస్తూ అందిస్తుంది.ఈ సంస్థ అందిస్తోన్న కార్యక్రమాలలో ఎంబీఏ, డాక్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మిన్‌స్ట్రేషన్ (డీబీఏ) అత్యంత ప్రాచుర్యం పొందినవి. వీటిని అనుసరించి మాస్టర్ ఆఫ్ లా ? ఇంటర్నేషనల్ బిజినెస్ మరియు ఫైనాన్స్ లా ; బిజినెస్ ఎనలిటిక్స్‌లో మాస్టర్ ఆఫ్ సైన్స్ , ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్ ఆఫ్ సైన్స్ వంటివి ఉన్నాయి. త్వరలోనే బ్యాచులర్ డిగ్రీలతో కూడా జీజీయు వరల్డ్‌వైడ్ అనుబంధం కుదుర్చుకోనుంది.ఈ మైలురాయి గురించి అప్‌గ్రాడ్ కో ఫౌండర్ ఫల్గున్ కొంపల్లి మాట్లాడుతూ "పరిశ్రమలో మారుతున్న ధోరణులకనుగుణంగా ప్రోగ్రామ్‌లను సృష్టించడం మాకు ఎప్పుడూ సవాల్‌గానే ఉంటుంది. అయినప్పటికీ దానిని సవాల్‌గా స్వీకరిస్తుంటాము. మా అభ్యాసకులకు అంతర్జాతీయంగా నాణ్యమైన విద్యను అందించడంతో పాటుగా ప్రభావవంతమైన స్కాలర్‌షిప్‌లతో వారి కలలను సాకారం చేస్తున్నాం. మా జీజీయు పోర్ట్‌ఫోలియోకు వచ్చిన స్పందన పట్ల చాలా సంతోషంగా ఉన్నాము" అని అన్నారు."లాభాపేక్షలేని యూనివర్శిటీ గా మేము జీజీయు వరల్డ్‌వైడ్‌ను ప్రారంభించడంతో పాటుగా అప్‌గ్రాడ్‌తో కలిసి ఈ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించాము. భారతదేశం నుంచి ఈ కార్యక్రమాలకు అమితాసక్తి కనిపిస్తోంది. తమ ప్రస్తుత ఉద్యోగాలు చేసుకుంటూనే యుఎస్ యూనివర్శిటీలలో విద్యనభ్యసించే అవకాశం ప్రొఫెషనల్స్‌కు లభిస్తుంది" అని ప్రొఫెసర్ జే గోన్జాలేజ్, వైస్ ప్రోవోస్ట్? గ్లోబల్ ఎఫైర్స్, గోల్డెన్ గేట్ యూనివర్శిటీ అన్నారు.

బాపు బొమ్మల కొలువుకు పట్టాభిషేకం పండగ
కళాప్రియులకు సాదర స్వాగతం
తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో..
తెలుగు యూనివర్శిటీ(నంపల్లి) ఆర్ట్ గ్యాలరీలో
జులై 22,23,24 తేదీలలో బాపు బొమ్మల అచిత ప్రదర్శన!
22 వ తేదీ ఉదయం 10 గంటలకు
ప్రారంభ సమావేశంలో పాల్గొనే ముఖ్య అతిథులు:
డా॥ మామిడి హరికృష్ణ-తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు
డా॥ ఓరుగంటి పార్వతీశం- ప్రముఖ కవి,వక్త
డా॥ ఏలేశ్వరి - ప్రముఖ చిత్రకారులు
శ్రీ అన్వర్ - ప్రముఖ చిత్రకారులు-సాక్షి
శ్రీ బి.ఎం.పి.సింగ్-ప్రముఖ రచయిత
24 వ తేదీ సాయంత్రం 5 గంటలకు
ముగింపు సమావేశంలో...
'బాపు బొమ్మలు బంగారు బొమ్మలు..'
ప్రముఖ నాట్య గురువు శ్రీమతి డా॥ శోభ
శివస్తుతించే నృత్యగీత సమర్పణం
ఈ సమావేశంలో మీతోపాట